


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 3 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 288 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చిక్కుల్లో చైనా ఆర్థిక రంగం



● 2లో

# ప్రజలకు పెట్రో నరకం

### పెట్రోల్, డీజిల్‌కు పోటెత్తిన వాహనాలు.. హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ నగరంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రక్కు డ్రైవర్ల ఆందోళనల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో నగరంలోని పలు బంకుల ఎదుట నో స్టాక్ బోర్డులు వెలిశాయి. క్రమంలో పెట్రోల్, డీజిల్ కోసం ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వేలాది వాహనాలు రోడ్లపైకి వచ్చాయి. పెట్రోల్ బంకుల ఎదుట వాహనాలు భారీగా బారులు తీరారు. ఒక్కసారిగా వాహనాలన్నీ రోడ్డెక్కడంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ స్తంభించింది.ఖైరతాబాద్ –లక్డీకపూల్ మార్గంలో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. మెహదీపట్నం – లక్డీకపూల్ మార్గంలోనూ వాహనాలు స్తంభించాయి. పంజాగుట్ట – బేగంపేట మార్గంలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ కాగా.. పంజాగుట్ట వంతెనపై నెమ్మదిగా వాహనాలు సాగుతున్నాయి. బంజారాహిల్స్, కూకట్‌పల్లితో పాటు పలు మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

ఇదిలా ఉండగా.. హిట్ అండ్ రన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. కొత్త నిబంధనలు వ్యతిరేకిస్తూ ట్రక్కు డ్రైవర్లు ఆందోళనకు దిగారు. ఆయిల్ ట్యాంకుల డ్రైవర్ల ధర్నాతో బంకుల వద్ద ఇంధన సరఫరా నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా ఇంధన ట్యాంకర్లు, ట్రక్కుల డ్రైవర్లు మెరుపు సమ్మెకు దిగారు. ఇంధన సరఫరా నిలిచిపోవడంతో బంకుల ఎదుట నోస్టాక్ బోర్డులు వెలిశాయి. కొరత వస్తుందనే భయంతో బంకులకు క్యూటిన వాహనదారులు క్యూకట్టారు. హైదరాబాద్‌తో చాలా రాష్ట్రాల్లో ఇంధన కొరత ఎదురవుతున్నది.



## మూసీ అభివృద్ధి మూడేండ్లలో

36 నెలల్లో పరీవాహక ప్రాంతాల నవీకరణ

తొలి దశలో 55 కిలోమీటర్లకు ప్రణాళిక

హెచ్‌ఎండీఏ అధికారుల సమీక్షలో రేవంత్



● 2లో

## 48కి చేరిన జపాన్ భూకంప మృతుల సంఖ్య..



టోక్యో: జపాన్ భూకంపం లో మృతిచెందిన వారి సంఖ్య 48కి చేరుకున్నది. ఇషికావా కేంద్రంగా 7.6 తీవ్రతతో భూకంపం నమోదు అయిన విషయం తెలిసిందే. ఇవాళ కూడా జపాన్‌లో ప్రకంపనలో నమోదు అవుతున్నాయి. ఇషికావాలో ఇవాళ మరోసారి 4.9 తీవ్రతతో భూకంపం వచ్చింది. సోమవారం వచ్చిన భూకంపం.. నాటో ద్వీపంలో నమోదు అయిన అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇవాళ ఎమర్జెన్సీ మీటింగ్ నిర్వహించింది. ప్రతి ఒక్కర్ని కాపాడుకోవాలని, విధ్వంసం వల్ల జరిగిన నష్టం పరిస్థితి గురించి ఆలోచించాలని ప్రధాని ఫుమియో కిషిదా పేర్కొన్నట్లు జపాన్ మంత్రి వెల్లడించారు. జపాన్ ప్రజలు అంతా అలర్ట్‌గా ఉండాలని, ఎందుకంటే రాబోయే వారం వరకు ఏడు తీవ్రతతో భూకంపాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు మంత్రి హయషి తెలిపారు.

➤ మిగతా 2లో..

## సింగరేణి సీఎండీగా బలరాం

### అడ్మినిస్ట్రేషన్‌కు శ్రీధర్ బదిలీ
### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా ఎన్ బలరాం నియమితులయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత సీఎండీ ఎన్ శ్రీధర్ పదవీకాలం పూర్తికావడంతో జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ చేశారు. ఐఆర్ఎస్ అధికారి అయిన బలరాం ఇప్పటి వరకు సింగరేణిలో ఫైనాన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన సీఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారని సీఎస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మంగళవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించిన బలరాం అనంతరం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ విద్యుత్తు కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలని బలరాంను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తామని తెలిపారు. సంక్షేమంలోనూ సింగరేణిని నంబర్ వన్ చేస్తానని చెప్పారు. ఒడిశాలోని నైనీబ్లాక్ నుంచి

➤ మిగతా 2లో..



## సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో మంటలు..

ఎగసిపడుతున్న అగ్ని కీలలు



● 2లో

## గజగజ వణికిస్తున్న చలి

జనవరి 6 వరకు బదులకు మూత..!



● 2లో

## బీజేపీ సిట్టింగ్ ఎంపీలకు టికెట్ డౌటే

మళ్లీ ఇస్తామన్న గ్యారెంటీ లేదు

తేల్చి చెప్పిన కిషన్‌రెడ్డి

పాలమూరు తనదేనంటున్న డీకే అరుణ

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

రాబోయే లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తానని సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ నుంచి బరిలో దిగుతానని ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రకటించుకుని, సన్నాహక సమావేశాలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'సిట్టింగ్

➤ మిగతా 2లో..



## రేపే కాంగ్రెస్‌లోకి షర్మిల



● 2లో

రాహుల్, ఖర్గే సమక్షంలో చేరనున్న వైఎస్ కుమార్తె.. నేడు సాయంత్రం ఢిల్లీకి

లోటస్‌పాండ్‌లో వైఎస్సార్టీపీ ముఖ్యులతో సమావేశం.. కాంగ్రెస్‌లో చేరికపై స్పష్టత

తెలంగాణలో మా పార్టీ పోటీ చేయనందునే హస్తం పార్టీకి అధికారం దక్కింది

కాంగ్రెస్‌తో పనిచేయాలని ఇదివరకే నిర్ణయం.. నాతో నడుస్తానన్న ఆళ్లకు ధన్యవాదాలు

ఇడుపులపాయలో షర్మిల.. వైఎస్ సమాధి వద్ద కుమారుడి పెళ్లి పత్రిక ఉంచి ఆశీర్వాదం

## ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు

ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ముందుకే..

దరఖాస్తుల ఆధారంగా అర్హులకు పథకాలు

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం జనవరి 2 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు.

➤ మిగతా 2లో..

# రేపే కాంగ్రెస్‌లోకి షర్మిల

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, ముఖ్యమంత్రి జగన్ చెల్లెలు వైఎస్ షర్మిల కాంగ్రెస‌లో చేరిక ఖరారైంది. గురువారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల సమక్షంలో ఆమె ఆ పార్టీలో చేరనున్నారు. వైఎసఆర్‌టీపీని కాంగ్రెసలో విలీనం చేస్తున్నట్లు ప్రకటిస్తారు. ఇందుకోసం ఆమె బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. వైఎసఆర్‌టీపీ ముఖ్యనాయకులు వాడుక రాజగోపాల్, తూడి దేవేందర్‌రెడ్డి, పిట్టా రాంరెడ్డి తదితరులూ వెళ్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు.. షర్మిల మంగళవారం లోట‌సపాండ్‌లోని వైఎస్సార్టీపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీని కాంగ్రెసలో విలీనం చేస్తున్నట్లు వారికి స్పష్టత ఇచ్చారు. ఏఐసీసీలో కీలక పదవి, ఆంధ్రప్రదేశ్ పీసీసీ బాధ్యతలు తనకిచ్చే అవకాశం ఉందనీ వారికి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అధిష్ఠానం ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించాలని, ఊగిసలాట వద్దని తూడి దేవేందర్‌రెడ్డి సూచించారు. ఊగిసలాట ఉండదని, విలీనం తర్వాత కాంగ్రెస్ ఇచ్చిన బాధ్యత స్వీకరించి పోరాటానికి సిద్ధపడతానని షర్మిల పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం లేదా నల్లగొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని ఒకరిద్దరు నేతలు సూచన చేశారు. సమావేశం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడారు. అన్ని అంశాలపై రెండ్రోజుల్లో స్పష్టత ఇస్తానన్నారు. తన వెంట నడుస్తానని ప్రకటించిన ఆళ్ల రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆమె ఇడుపులపాయ బయల్దేరి వెళ్లారు.

చేరికపై ఇదివరకే నిర్ణయం: షర్మిల

కాంగ్రెసలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని, దీనిపై ఇది వరకే నిర్ణయం తీసుకున్నానని షర్మిల తెలిపారు. ఇడుపులపాయలోని వైఎసఆర్ ఘాట్ వేదికగా సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెసతో కలిసి పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రకటించారు. మంగళవారం వైఎసఆర్ ఘాట్‌ను షర్మిల, ఆమె తల్లి వైఎస్ విజయలక్ష్మి, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కాబోయే కోడలు అట్లూరి ప్రియ, ఆమె తల్లిదండ్రులు అట్లూరి శ్రీనివాస్, మాధవితో కలిసి సందర్శించారు. కుమారుడి వివాహ పత్రికను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఉంచారు. సమాధి వద్ద, ఘాట్ ఆవరణలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించాలని తండ్రి చెంతకు వచ్చామని, ఆయన ఆశీర్వాదం తీసుకున్నామని షర్మిల అన్నారు. కాంగ్రెసలో పనిచేయాలని ఇదివరకే నిర్ణయించామని, తెలంగాణలో కాంగ్రెసకు తాము మద్దతివ్వడం వల్లే అధికారంలోకి వచ్చిందన్నారు. కేసీఆర్ ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని దించడంలో వైఎసఆర్‌టీపీ చాలా పెద్దపాత్ర పోషించిందని.. 31 నియోజకవర్గాల్లో కాంగ్రెసకు 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందని, తాము పోటీచేయకపోవడమే దీనికి కారణమని తెలిపారు. తాము పోటీ చేసి ఉంటే కాంగ్రెసకు ఇబ్బంది తలెత్తేదని, తమ పార్టీ, తాను చేసిన త్యాగానికి విలువిచ్చి.. కాంగ్రెస్ ఆహ్వానించిందన్నారు. 'ఆ పార్టీతో కలిసి పనిచేసేందుకు అభ్యంతరం లేదు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ. ప్రజల భద్రత కోసం పనిచేసే పార్టీని బలపరచాలని నిర్ణయించాం. బుధవారమే ఢిల్లీ వెళ్తున్నా. ఒకట్రెండు రోజుల్లో మీ ప్రశ్నలన్నింటికీ సమాధానం దొరుకుతుంది' అని చెప్పారు. కాంగ్రెసలో చేరాక షర్మిల విజయవాడ రానున్నారు. ఆమె సమక్షంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులతో కలసి పార్టీలో చేరతారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో

# మంటలు..

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి బట్టల దుకాణం 'సీఎంఆర్ షాపింగ్ మాల్'లో మంటలు చెలరేగాయి. ఈ సంగతి తెలిసిన వెంటనే అగ్ని మాపక దళ సిబ్బంది చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. బట్టల దుకాణం కావడంతో మంటలు ఎగసి పడుతున్నాయి. మంటల తీవ్రతకు చుట్టుపక్కల దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఇండ్లు, అపార్ట్ మెంట్ల వాసులు భయాందోళనకు గురవుతున్నారు. షాపింగ్ మాల్ పూర్తిగా దగ్ధమైనట్లు తెలుస్తోంది. మంటల తీవ్రతతో అగ్ని మాపక దళ సిబ్బంది.. షాపింగ్ మాల్ వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

షాప్ మూసివేసే సమయంలో అగ్ని ప్రమాదం జరిగినందున లోపల సిబ్బంది ఉన్నారా?.. లేదా తెలియడం లేదు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయా.. ఫైర్ సేఫ్టీ రక్షణ చర్యలు తీసుకున్నారా? లేదా తెలియడం లేదు. మంటలు ఆర్పిన తర్వాత గానీ పూర్తి వివరాలు బయటకు వస్తాయని భావిస్తున్నారు. మంటలు ఎగసి పడటంతో ఈ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అధికారులు స్థానిక వాటర్ ట్యాంకర్లను రప్పించి మంటలను ఆర్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని ఫైరింజన్లన్నీ అక్కడికి తెలుస్తున్నది.

మంటలు ఎగసి పడటంతో వాటిని ఆర్పివేయడం కష్టంగా కనిపిస్తున్నది. సకాలంలో అగ్ని మాపక దళాలు వచ్చినా మంటలు ఆపలేకపోతున్నారు. షాపింగ్ మాల్ మూసివేసే సమయంలో మంటలు చెలరేగినట్లు తెలుస్తున్నది. ఈ సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసు, సివిల్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

## చిక్కుల్లో చైనా

# ఆర్థిక రంగం

## ఉద్యోగాలు లేవు, కష్టాల్లో కంపెనీలు
## కనీసావసరాల కోసమూ జనం కష్టాలు
## స్వయంగా అంగీకరించిన జిన్‌పింగ్

బీజింగ్, జనవరి 2: చైనా ఆర్థిక పరిస్థితి సరిగా లేదని స్వయంగా ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ అంగీకరించారు. ఆర్థికరంగం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదని పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా దేశ ప్రజానీకాన్ని ఉద్దేశించి ఆయన టీవీలో ప్రసంగించారు. కొన్ని కంపెనీలు, పారిశ్రామిక రంగాలు తీవ్ర కష్టాల్లో ఉన్నాయని, ప్రజలకు ఉద్యోగాలు లభించటం లేదని, కనీస అవసరాలు తీర్చుకోవటానికి కూడా జనం ఇబ్బందులు పడుతున్నారని జిన్‌పింగ్ చెప్పారు. ఇటువంటి సమస్యలు ఉన్నప్పటికీ.. ఆర్థికరంగాన్ని చక్కదిద్దుతామని ఆయన భరోసా వ్యక్తం చేశారు. జిన్‌పింగ్ సందేశానికి కేవలం కొన్ని గంటల ముందే.. దేశంలోని పరిశ్రమల పనితీరుకు సంబంధించి జాతీయ గణాంకాల బ్యూరో డిసెంబరు నెల 'పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్' (పీఎంఐ)ను వెలువరించింది. ఆ నెలలో ఫ్యాక్టరీల్లో కార్యకలాపాలు గత ఆరునెలల కనిష్ఠానికి పడిపోయాయని వెల్లడైంది. నవంబరులో తయారీరంగం పీఎంఐ 49.4గా నమోదు కాగా, డిసెంబరులో అది మరింత తగ్గి 49కి పడిపోయింది. పీఎంఐ రీడింగ్ 50కి పైన ఉంటేనే పరిశ్రమల కార్యకలాపాలు బాగా నడుస్తున్నాయని లెక్క. 50కన్నా తక్కువ ఉంటే పరిశ్రమలు నెమ్మదించాయని అర్థం చేసుకోవాలి. 3నెలలుగా పీఎంఐ 50కి తక్కువగానే ఉంది.

ఆశించిన ఫలితాలనివ్వని ప్రభుత్వ చర్యలు

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనాను నిరుద్యోగం, ధరల పతనం, తగ్గిన డిమాండ్, స్థానిక ప్రభుత్వాలపై కొండలా పెరిగిపోయిన ఆర్థికభారం వంటివి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆర్థికరంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, ఉద్యోగావకాశాలు కల్పించటానికి చైనా ప్రభుత్వం గత ఏడాది కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాలేదు. జిన్‌పింగ్ హయాంలో ఆర్థికరంగంపై ప్రభుత్వ నియంత్రణ బాగా పెరగటం వల్ల ప్రైవేటు రంగంలో వృద్ధి మందగించింది. జాతీయ భద్రత పేరుతో కార్పొరేట్ కంపెనీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపటంతో అంతర్జాతీయ పెట్టుబడిదారులు చైనా ముఖం చూడటం లేదు. మరోవైపు, దేశీయ దిగ్గజం అలీబాబా అంతర్జాతీయ స్థాయి కంపెనీగా ఎదగటంతో, ఆర్థికరంగం ఎక్కడ తమ చెప్పుచేతుల్లోంచి జారిపోతుందోనన్న అనుమానంతో చైనా కమ్యూనిస్టు పార్టీ ఆ కంపెనీపై కొరడా ఝుళిపించింది. దీంతో అలీబాబా గ్రూపు కంపెనీలు కూడా బలహీనపడిపోయాయి.

## ప్రభుత్వ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం ఏరియా జిఎం :



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 2/అక్షరం న్యూస్ :**



కలెక్టరేట్ కార్యాలయం నందు మంగళవారంకలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ని జిల్లాకొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు అలాగే జాయింట్ కలెక్టర్ పి.రాంబాబు , భీమా నాయక్, (చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్), కృష్ణ గౌడ్ డి. ఎఫ్. ఓ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ పుష్ప గుచ్ఛం తో సన్మానించారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం, కొత్తగూడెం ఏరియాలోని బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్, ఎన్విరాన్మెంట్ సేఫ్టీ గురించి వివరించి నూతన వి.కే ఓ సి ఉపరితల గని ప్రారంభం గురించి చర్చించారు. ఈ కార్యక్రమములో ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య నాయక్ లు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు శిక్ష :

**భద్రాద్రిజిల్లా /కొత్త గూడెం /జనవరి 2/అక్షరం న్యూస్ :**

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గొల్లపూడి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. 2018 అక్టోబర్ 17న మణుగూరు పైలెట్ కాలనీకి చెందిన రాధారపు వెంకట్ నారాయణ తన అల్లుడు నాగేశ్వరరావు తన వియ్యపురాలు తులసమ్మ లపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన మణుగూరు కు చెందిన పెండ్యాల కోటేశ్వరరావు, పెండ్యాల ధనలక్ష్మి,పెండ్యాల రమేష్ కుమార్, గాజులవరపు వెంకటేశ్వర్లు, గాజులవరపు శ్రీలతలపై తన వియ్యపురాలు తులాశమ్మ తన అల్లుడు నాగేశ్వరరావు లపై దాడి చేసి ముఖంపై, శరీరంపై ఇనుప రాడ్లతో కొట్టినారని, చంపుటకు ప్రయత్నించినారని అంత క్రితము తులిశమ్మను వదిలేసి ధనలక్ష్మి రెండో వివాహం చేసుకున్నాడని, తన వియ్యపురాలగు తులాషమ్మ తన అల్లుడు నాగేశ్వర రావు కు చెందవల్సిన ఆస్తిపాస్తులు ఆస్తులు పంచకుండా రెండో భార్య ధనలక్ష్మి తన పిల్లలకి పంచినాడని,అంతకుముందు గొడవ జరిగినదని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎస్ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకొగా అప్పటి ఇన్స్పెక్టర్ ఎమ్. అశోక్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్ సీటు దాఖలు చేశారు కోర్టులో సాక్షులను విచారించారు. పెండ్యాల కోటేశ్వరరావు పెండ్యాల ధనలక్ష్మి పెండ్యాల రమేష్ కుమార్ ల పై నేరం రుజువైనదని కోర్టు భావించి ఒక్కొక్కరికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష ఒక్కొక్కరికి ?1000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. గాజుల గారు వెంకటేశ్వర్లు గాజులవారపు శ్రీలతలపై నేరము రుజువు కాలేదని కేసును వారిపై కొట్టివేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీర్జా ఫిరదౌసి వాధించారు. కోర్టు లైసన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ మణుగూరు కోర్టు పిసి ( ఎం. అశోక్) లు సహకరించారు

## పాలకులంకాదు..సేవకులు.. మంత్రి పొంగులేటి...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 2 /అక్షరం న్యూస్ :/**

ప్రభుత్వం ఏర్పడి 48 గంటల్లోనే ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా సంక్షేమ పథకాలైన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం ప్రారంభించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులం కాదని ప్రజలకు సేవ చేసే సేవకులం అని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏర్పాటుచేసిన ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల గుమ్మాల వద్దకు ప్రభుత్వ అధికారులు వచ్చి ప్రజా సమస్యల తెలుసుకుంటున్నారని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలను అందిస్తామన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో కట్టిన కాళేశ్వరం బ్యారేజ్ చూస్తే కడుపు తరుక్కుపోయిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మాణాల పేరుతో అప్పుల చేసిన ప్రజాధనం అవినీతిపాలైందని విమర్శించారు. హామీలన్నీ నెరవేర్చేందుకు ఎంత దూరమైనా వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఎంపీపీ మంగీలాల్ జడ్పిటిసి బెల్లం శీను సర్పంచ్ కొండబాల ఎంపీటీసీ రేణుక నాయకులు నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ ప్రజా ప్రతినిధులు మండల అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి సమ్మెకు వెళ్తాం

## ఆర్టీసీ అద్దెబస్సుల యాజమాన్యం

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

ఆర్టీసీ అద్దె బస్సుల యాజమాన్యం సమ్మెకు సిద్ధమైంది. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించని పక్షంలో 5 నుంచి సమ్మెకు వెళ్తామని హెచ్చరించింది. అద్దె బస్సులకు నిర్వహించిన టెండర్లలో కూడా అద్దె బస్సుల యాజమానులు పాల్గొనలేదు.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయా ణం చేస్తున్న మహిళలు తమ బస్సులలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారని, మైలేజీ తగ్గుతుందని, బస్సు లు పాడవుతున్నాయని అదె బస్సుల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సులో పరిమితికి మిం చి ప్రయాణికులున్న సమయంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ వర్తించదని, దీంతో బస్సు యాజమాన్యం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు.



## మూసీ అభివృద్ధి

# మూడేండ్లలో

**హైదరాబాద్, జనవరి 2 (అక్షరం న్యూస్)**

నగరంలోని మూసీ నది పరివాహక ప్రాంతం అభివృద్ధికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం నానక్‌రాంగూడలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, హెచ్ఎండీఏ కమిషనర్ దానకిశోర్, హెచ్ఎండీఏ జాయిం ట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, సీఎం ఓఎస్డీ అజిత్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ మూసీనది పరివాహక ప్రాంతాన్ని రాబోయే 36 నెలల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. అందులో భాగంగా తొలుత హైదరాబాద్ నగరం పరిధిలోని 55 కిలోమీటర్ల మేర ఉన్న మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్దేశించారు.
అన్ని వర్గాల ప్రజలకు అనువైన ఐకానిక్ డిజైన్ ఎంపిక చేయాలని అధికారులకు సూ చించారు. అమ్యూజ్‌మెంట్ పార్కు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్‌మాల్స్ ఇలా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ ఉండాలని చెప్పారు. ఇందుకోసం విదేశాలతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో నదీ పరివాహక ప్రాంతాల్లో ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టుల డిజైన్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 3 నెలల్లోలోగా సంబంధిత పనులు ప్రారంభించేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆకస్మిక వరదలు వచ్చినా తట్టుకొనే విధంగా వర్షపు నీటిని మూసీలోకి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూసీనది పరివాహక అభివృద్ధికి భవిష్యత్తులో ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందు జాగ్రత్తగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న చారిత్రక కట్టడాలైన చార్మినార్, తారామతి బరాదరి, ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్ డిజైన్ రూపొందించాలని అన్నారు. పీపీపీ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

# సింగరేణి సీఎండీగా బలరాం

ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తామని వివరించారు.

సింగరేణి అభివృద్ధిలో శ్రీధర్ కీలక పాత్ర
1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఎన్ శ్రీధర్ 2015 జనవరి 1న సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య సంధానకర్తలా వ్యవహరించారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో రూ.11,928 కోట్లుగా ఉన్న సింగరేణి టర్నోవర్ 2022-23 నాటికి రూ.32,500 కోట్లకుపైగా పెరగడంలో కీలక పాత్ర పోషించారు.

# గజగజ వణికిస్తున్న చలి

**న్యూఢిల్లీ, జనవరి 2 (అక్షరం న్యూస్)**

ఉత్తరాది రాష్ట్రాలను చలి గజగజ వణికిస్తున్నది. ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో చలి చంపేస్తున్నది. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో అయితే జనం ఇంటి నుంచి కాలు పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, లక్నో జిల్లాల్లో చలి ప్రభావం మరింత తీవ్రంగా ఉన్నది.

తీవ్రమైన చలి, పొగమంచు కారణంగా వారణాసిలో ఇప్పటికే జనవరి 6 వరకు స్కూళ్లకు సెలవు ప్రకటించగా.. తాజాగా లక్నో జిల్లాలో కూడా స్కూళ్లను మూసేశారు. ఒకటి నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు ఈ నెల 6 వరకు సెలవులు ప్రకటించారు. అయితే 9 నుంచి 12 వరకు చదువుతున్న పిల్లలకు సెలవులు ఇవ్వకపోయినా టైమింగ్స్‌లో మార్పులు చేశారు. వారికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తరగతులు బోధించనున్నారు.

# ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు

ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజే ప్రజలకు ఇచ్చిన హామీల్లో ముందుగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించగా, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను క్యాబినెట్ ఆమోదించి వాటికి చట్టబద్ధత కల్పించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. వాటి అమలుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా 24 గంటల కరెంట్ ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులందరికీ పథకాలను అందేలా చూస్తామని అన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకూ స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశించిన స్థాయిలో పాలన అందించి అభివృద్ధి, సంక్షేమంతో ముందుకెళ్తామని తెలిపారు.

# బీజేపీ సిట్టింగ్ ఎంపీలకు టికెట్ డౌటే

ఎంపీలకు సీటు గ్యారెంటీ అని ఎక్కడా చర్చ జరగలేదు. ఇలాంటి వార్తలు బేస్‌లెస్' అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఈ నెల 7,8 తేదీల్లో పార్టీ నేతల సమావేశం నిర్వహిస్తామని, లోక్‌సభ ఎన్నికల కోసం పార్టీ కమిటీలను నియమిస్తామని చెప్పారు.లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని, జనసేనతో పొత్తు ఉండదని స్పష్టంచేశారు. ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ వరంగల్ నుంచి పోటీ చేస్తారనే విషయం తమ పార్టీ ఇప్పటివరకు చెప్పలేదని, అలాంటి చర్చ జరగలేదని పేర్కొన్నారు. దీంతో కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై జనసేన, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. బీజేపీ హైకమాండ్‌తో తాము చర్చలు జరుపుతున్నామని జనసేన నేతలు చెప్తున్నారు. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి టికెట్టు ఇస్తామని చెప్తే బాగుండేదని మందకృష్ణ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఈటలపై పార్టీ నేతల గుర్రు
ఒకవేళ తనకు కరీంనగర్ టికెట్ ఇవ్వకపోతే మల్కాజిగిరి నుంచి పోటీచేస్తానంటూ ఈటల రాజేందర్ తన అనుచరులతో చెప్పుకోవడంపై పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హుజూరాబాద్‌లో ఓడిపోయిన వ్యక్తికి మళ్లీ ఎంపీ టికెట్ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. మహబూబ్‌నగర్ టికెట్‌ను జితేందర్‌రెడ్డి, డీకే అరుణ ఆశిస్తున్నారు. డీకే అరుణ ఆ టికెట్ తనకేనని చెప్పుకోవడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం :

**భద్రాద్రి జిల్లా /కొత్త గూడెం /జనవరి 2/అక్షరం న్యూస్ :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ మ్యాజిస్ట్రేట్ ప్రియాంక ఆల ని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని విభాగాలలో ప్రగతిని సాధించాలని రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని దానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అన్ని విధాల సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ కోశాధికారి కస్తాల వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కనకదుర్గ, కార్యదర్శి బి సులోచన రాణి, కార్యవర్గ సభ్యులు శీలం శ్రీనివాసరావు, బి గనియా, డాక్టర్ బి వీరబాబు, కొత్తగూడెం అధ్యక్షులు జే అబ్రహం, ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య, జిల్లా అధికారులు కార్యవర్గ సభ్యులు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు



# ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
-నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పథకాలను అమలు చేస్తాం
-పెద్దపల్లి మున్సిపాలిటీలోని 19వ వార్డు లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -02 అక్షరం న్యూస్

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీ లోని 19వ వార్డు అంబేడ్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను ప్రతిరోజు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, వార్డు సభల్లో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని ఆయన తెలిపారుప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లిలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి కార్పొరేట్ కు ధీటుగా విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి తమ పిల్లలని పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. మన పిల్లల అభివృద్ధి కోసం మనం బాధ్యత తీసుకోవాలని, వారి చదువుపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కొంత సమయం పిల్లలు చదువుకునేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ప్రజలు దరఖాస్తులు సమర్పించిన తరువాత వారికి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో తెలియజేస్తూ అందిస్తున్న రశీదును కలెక్టర్ పరిశీలించి, సదరు రశీదును జాగ్రత్తగా భద్ర పర్చుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మునిసిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ చైర్స్ బహుకరణ









సూర్యాపేట/ నేరేడుచర్ల/జనవరి 2 (అక్షరం న్యూస్):-

వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పదవ తరగతి విద్యార్థులకు సమకూరిన స్టడీ చైర్స్.... నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకొని వాసవి వనితా క్లబ్స్, పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ అవర్స్ మొదలైన సందర్భాన్ని పురస్కరించుకొని వారు చైర్స్ లో కూర్చొని చదువుకునే సౌకర్యాన్ని కలుగజేస్తూ 54 స్టడీ చైర్స్ 40 వేల రూపాయలు వెచ్చించి అందించారు ఇటీవల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు విద్యార్థుల ఇబ్బందిని తెలియజేస్తూ వారిని సంప్రదించగా విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని, వెంటనే స్పందించి నేడుపాఠశాలలో పుర కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్స్ అమరవరపు లలితా భరత్, ఆర్ నాగయ్య చేతుల మీదుగా అందించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారు నిస్వార్థ సేవలతో పేద వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ విధంగా సేవలందించడం మరియు పేదలు,ఆపన్నులకు మరియు ఇంకెన్నోప్రజోపకారార్థం సేవలందిస్తూ ప్రజాభిమానాన్ని పొందాలన్నారు. కౌన్సిలర్లు లలితా భరత్ నాగయ్య మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి సేవలను కొనియాడారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఇటీవల పాఠశాలకు విచ్చేసి అధ్యక్షులుగా ఉండి హామీ ఇచ్చిన క్లబ్స్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత లు ప్రస్తుతం జోన్ చైర్మన్ లుగా ఎన్నిక కాబడి మొదటి సేవా కార్యక్రమాన్ని ఈ విధంగా చేపట్ట డం ఆనందదాయకమని నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని పేద విద్యార్థులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వనిత క్లబ్ ప్రతినిధులు గరినే అరుణకుమారి ఈగ భాగ్యలక్ష్మి గెల్లి మహాలక్ష్మి రాచకొండ శోభ వాసవి క్లబ్ ప్రతినిధులు రాచకొండ శ్రీనివాసరావు, శేఖర్, మాశెట్టి సైదయ్య, పి వి టి, ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు, నీలా రామ్మూర్తి, కిషన్, గోపాలకృష్ణ, గరిని ప్రసాద్, మధు,నాగేశ్వరరావు, అనంత సత్యనారాయణ, ఉపాధ్యాయులు నరసకుమారి పద్మావతి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, మాధవి, కళ్యాణి, నరసింహారావు రవి, శ్రీనివాసరావు, స్రవంతి, భవాని, కల్పన, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం....!

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.






రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 02 (అక్షరం న్యూస్):

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలో 14వ వార్డు న్యూ అర్బన్ కాలనీలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధి 10లక్షల వరకు పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు..ప్రజాప్రాలన సమయంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల తో పాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు..పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. తన గెలుపులో భాగస్వామ్యమైన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు..ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందించే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.

# పేషెంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి
-ఆసుపత్రిలో మందుల డబ్బాలను ఫార్మసి స్టోర్ లో భద్రపర్చాలి
-మాతా, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -02 అక్షరం న్యూస్:



పేషెంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచి వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఉన్న ప్రసూతి ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, పోస్ట్ ఆపరేటివ్ వార్డు, వివిధ బ్లాక్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రిలో పేషంట్ల రిజిస్ట్రేషన్ వద్ద ఎదురు చూస్తున్న రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో మందుల డబ్బాలను ఫార్మసి స్టోర్ లో భద్రపర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లు, వారి సహాయకులతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలని, వారితో ఓపికగా వ్యవహరించాలని , మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 8న జిల్లా కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో ప్రజావాణి

రామగుండం మునిసిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -02 అక్షరం న్యూస్

జనవరి 8న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు.ప్రజలు జిల్లా కేంద్రంలో, రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అధికారులు మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జనవరి 8న ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి...!

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 02 (అక్షరం న్యూస్):

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం(శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ వారి దత్తత దేవాలయం) మాఘ అమావాస్య జాతర సందర్భంగా వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి స్వామివారి సన్నిధికి వచ్చిన సందర్భంగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు.. తన చిన్నతనం నుండి స్వామి వారి జాతరలో పాల్గొంటున్నాని, గతంలో ఎడ్ల బండి పై వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకునేవారు అని ఆనాటి రోజులను గుర్తు చేశారు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలో భక్తులు పెద్ద ఎత్తున జాతర మహోత్సవానికి వస్తుంటారని భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు..

# నేడు ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారుల భవిష్యత్తు కార్యాచరణ సభ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు నేటి సభను విజయవంతం చేయాలి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.02/ అక్షరం టౌన్ న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించారు . అనంతరం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ చార్వాక మాట్లాడుతూ నేడు అనగా జనవరి 3 ,ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎమ్.ఎన్.ఆర్ కన్వెన్షన్ హాల్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు భవిష్యత్తు కార్యాచరణ పేరుతో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకి తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండరాం, గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజరవుతారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మరియు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు నేటి సమావేశంకు హాజరై భవిష్యత్తు కార్యాచరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకటి కార్తిక్, తెలంగాణ ఉద్యమకారులు నవతన్, తెలంగాణ సురేష్ , వల్లాల భరత్, జాడి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ “ప్రజా పాలన “ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో “ప్రజా పాలన” కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహశీల్దార్ రాజ్ కుమార్ గారు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడమే ప్రజాపాలన లక్ష్యం



### - ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం...

**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి 2 (అక్షరంన్యూస్):**
సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ గ్రామ సభ కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల హామీలు ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఈ యొక్క ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలు ఈనెల 6వ తారీఖు వరకు ఉంటాయని, అధికారుల నేరుగా ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరిస్తారని చెప్పారు.ఈ ప్రజా పాలన గ్రామసభ లోమహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు ,గృహజ్యోతి,చేయూతపథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరు వృద్ధాప్య పింఛన్లు,గ్యాస్, రేషన్ కార్డులు,పోడు భూమి పట్టాలు గురించి ప్రతి ఒక్క సమస్యను ఈ ప్రజా పాలనలో పెట్టండి అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు అసెంబ్లీ ఎన్నికలలో వారిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదు అని ఆయన అన్నారు మీకు ఏ కష్టం వచ్చిన మణుగూరు లో ప్రజాభవన్ మీకు అందుబాటులో ఉంటుందని మీకు ఏ పని కావాలన్నా ఎవ్వరికి కూడా రూపాయి ఇవ్వొద్దని అలా ఎవరైనా డబ్బులు అడిగితే నా ద్రుష్టికి తీసుకొని రావాలని అయన అన్నారు అలాంటి వారిని కనీసం ప్రజాభవన్ గేటు కూడా తాకనివ్వను అని అన్నారు నా ఓటమి కోసం బి ఆర్ ఎస్ లో పని చేసిన ఏ ఒక్కరిని కూడా నా దగ్గరకు రానివ్వను అని నా గెలుపు కోసం కృషి చేసిన వారెవరు వాళ్ళని నా దగ్గరకు రానిస్తాను అని అపోహలు పెట్టుకోవద్దని నా కార్యకర్తలను నేను నా గుండెల్లో పెట్టుకొని ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఆరు గ్యారంటీలను ఆలస్యం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

### -కొత్త రేషన్ కార్డులను తప్పకుండా ఇస్తాం..
### -చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి2, (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను ఆలస్యం చేయకుండా వేగంగా పనులు జరిపించాలని నిర్ణయం ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జి. వివేక్ వెంకట స్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల 16వ వార్డులో నిర్వహిస్తున్నా ప్రజాపాలన కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే వివేక్ పర్యటించారు.అయితే పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో జరుగుతున్నా ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తు స్వీకారంలో ఆ రోజు ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను వేగంగా అమలు చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నాట్లు తెలిపారు.ఆ నేపథ్యంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు అనే రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాట్లు వెల్లడించారు.అలాగే 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని దాన్ని కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తామన్నారు.దాంతో అభయహస్తంకు ధరఖాస్తు అందరూ చేసుకునేల ప్రతి ఒక్కరు బాధ్యతగా చూడాలని తెలిపారు.ముఖ్యంగా ఎవరైనా ఆ దరఖాస్తులు చెయ్యని వారు ఉంటే వెంటనే వాళ్ల ఇంటికి అధికారులు వెళ్లాలని ఫోన్ చేసి వాళ్లతో మాట్లాడలని ప్రకటించారు.ఆ సమయంలో అభయ హస్తం ధరఖాస్తులను ఆ ప్రజా పాలన ప్రోగ్రాంలో ఎమ్మెల్యే వివేక్ స్వీకరించారు.ఆ కార్యక్రమంలో పట్టణ మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కల,డిఆర్డిఏ శేషాద్రి,మున్సిపాలిటీ కమిషనర్ వెంకటనారాయణ,టీపీసీసీ కార్యదర్శి పి.రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.అబ్దుల్ అజీజ్,వార్డు కౌన్సిలర్,మున్సిపాలిటీ అధికారులు మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు లాడెన్,ఆర్పీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



# ఏ.ఎన్.ఎం దుర్గాభవాని ని విధుల నుండి తొలగించాలని ఐటిడిఏ పిఓ కు మెమోరాండం

### ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనేతరులకు అవకాశాలు: రాజేష్ నాయక్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.02/అక్షరం న్యూస్**
ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సమీప బంధువు బీసీ సామాజిక వర్గానికి చెందిన గిరిజనేతరాలు అయిన ఏ.ఎన్.ఎం దుర్గాభవాని ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగం అవకాశం కల్పించారని ఆరోపిస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మంగళవారం భద్రాచలం ఐటిడిఏ పిఓ కు ఫిర్యాదు చేశారు. అనంతరం రాజేష్ నాయక్ మాట్లాడుతూ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉద్యోగాలను గిరిజనులతోనే భర్తీ చేయవలసి ఉండగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సమీప బంధువు బీసీ సామాజిక వర్గానికి చెందిన సామినేని దుర్గా భవాని కి ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనేతరాలు అయినా ఆమెకు ఏఎన్ఎంగా ఉద్యోగం అవకాశం కల్పించారని దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నత వర్గానికి చెందిన సామినేని దుర్గాభవాని కి వత్తాసు పలుకుతు ఆమె నియామకం పట్ల ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి విచారణ చేయడం లేదని ఆరోపించారు. తన బావ గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ అండదండలతో సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్ పై వచ్చి నేటికీ విధులు నిర్వహిస్తున్నారని ఆమెపై సమగ్ర విచారణ చేసి అక్రమంగా ఉద్యోగం పొందిన దుర్గాభవాని ని ఉద్యోగం నుండి తొలగించి ఆమె ఇన్నాళ్లు పొందిన జీతాన్ని రికవరీ చేయాలని, ఆమెకు ఉద్యోగం ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు కొమరం బుచ్చయ్య, విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ప్రకాష్, ఎల్ హెచ్ పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుశ నాయక్, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవులు విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్దన్

### రిజర్వేషన్లు, కార్మిక సమస్యలపై అనేక రచనలు చేసిన బర్ధన్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఘనంగా ఏబి. బర్ధన్ 8వ వర్ధంతి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి. 02/ అక్షరం టౌన్ న్యూస్**

శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన ఏబి.బర్ధన్ ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ భద్రాది జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి. బర్ధన్ 8వ వర్ధంతిని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో నిర్వహించారు. తొలుత బర్దన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. నాగ్ పూర్ లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాదని, నగర పార్టీ, విదర్భప్రాంత పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపాడన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీ కేంద్రంగా పనిచేశారని, ఆ సమయంలో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియుసి యూనియన్ను నిర్మించడంతోపాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్లంటిని కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశాడన్నారు. రక్షణరంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ముందుకు నడిపాడన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్దీతో కృషి చేశారని, వామపక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక, రాజకీయ చర్చలు సాగించారన్నారు. రిజర్వేషన్లు, కార్మిక సమస్యలపై అనేక రచనలు చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణకోసం, శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్ధన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, మాతంగి లింగయ్య, లక్ష్మినారాయణ, వేల్పుల భాస్కర్, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం

**పెద్దపల్లి టౌన్ జనవరి 2 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మున్సిపల్ శాంతినగర్ లోని నాయి బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి, తన గెలుపుకు సహకరించిన నాయి బ్రాహ్మణులకు ధన్యవాదాలు తెలిపారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని, ఎలాంటి సమస్య వచ్చినా మీ కుటుంబ సభ్యునిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే కమ్యూనిటీ హాల్ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సూత్రపు పరమేష్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగెళ్లపల్లి రాయబోసు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఓదెల మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సత్యం, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి సాగర్, జూలపల్లి మండల అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పెద్దపల్లి మండల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత సదరం సర్టిఫికెట్ ఉన్నవారు మళ్లీ సదరం క్యాంపుకు హాజరు కానవసరం లేదు డి.ఆర్.డి.ఓ.-వి. శ్రీధర్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -02 అక్షరం న్యూస్**
జిల్లాలోని దివ్యాంగులు శాశ్వత సదరం సర్టిఫికెట్ ఉన్నవారు మళ్లీ సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసి హాజరు కావాల్సిన అవసరం లేదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అర్హత గల దివ్యాంగులు క్రొత్తగా మొదటిసారి సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, గతంలో తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు మాత్రమే మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని సదరం క్యాంపుకు హాజరు కావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం




**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 2 అక్షరం న్యూస్**
నియోజవర్గం లోని అన్ని పాఠశాలల యజమాన్యాల సంఘం ట్రస్మా ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుకి స్థానిక గాయత్రీ విద్యా నికేతన్ స్కూల్ ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ట్రస్మా నాయకులు ట్రస్మా మండల అధ్యక్షుడు శ్రీధర్ మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి...!

**ఆర్డీవో పి మధుసూదన్.**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 02 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డిఓ పి మధుసూదన్ ఎంపీడీవో రామిరెడ్డి స్థానిక సర్పంచి సోయినేని కరుణాకర్ లు ప్రారంభించారు ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ఉద్దేశించిన ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ వేములవాడ రూరల్ అధ్యక్షులు గోస్కుల రవి పంచాయత్ కార్యదర్శి శ్యామల ఏఎన్ఎం శ్రీలత అంగన్వాడీ టీచర్ ఆశ వర్కర్లు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలోనే రాజకీయాలు “

### -పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం పని చేయుటకు సిద్ధంగా ఉన్నాం
### -కొత్తగూడెం పట్టణ అభివృద్ధియే ద్వేయంమునిసిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.02/ అక్షరం టౌన్ న్యూస్**
ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన వారితో కలిసి పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమంకోసం పని చేయుటకు సిద్ధంగా ఉన్నామని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక 6వ వార్డులో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సభకు మునిసిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి సందర్శించి దరఖాస్తుదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న అధికారులు వివరించి ఎటువంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఆదేశించారు. 6 వ వార్డులో ఇప్పటివరకు దాదాపుగా 600 దరఖాస్తులు పంపిణీ చేయడం జరిగిందని, అందులో 581 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచారణ జరిపి సరియైన లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ గారు 18, 26 వార్డులలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం మునిసిపాలిటీ ప్రజల మరియు కొత్తగూడెం పట్టణ అభివృద్దే ద్వేయంగా గతంలో లాగానే కార్యక్రమాలు చేపడతామని, ఈ కార్యక్రమం సజావుగా సాగడానికి సహకరించిన మునిసిపల్ కమిషనర్ రఘు , టీమ్ లీడర్ పబ్లిక్ హెల్త్ డి.ఈ శ్రీనివాస్ , మునిసిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు, మీడియా మిత్రులకు, పోలీసు శాఖ వారికి, వైద్య సిబ్బందికి చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పరకాల అయ్యప్ప స్వామి ఆలయంలో పదవ వార్షికోత్సవం

**హనుమకొండ /పరకాల /జనవరి 02, అక్షరం న్యూస్.**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో నెలకొన్న హర హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ పదవ వార్షికోత్సవ మహోత్సవం మంగళవారం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కర్త, పరకాల పట్టణ ప్రముఖ వైద్యుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి నిత్యభిషేకం చేశారు. తదనంతరం అర్చకులు కొలనుపాక అఖిల్ అయ్యగారు ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త సిరంగి సంతోష్ కుమార్, గురు స్వాములు సాయిని దేశపతి, వడ్ల రాజు, గోపీనాథ్, బండారి యాదగిరి, దేశిమి మోహన్ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజలో పరకాల ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు భారీగా పాల్గొని భజనలు చేస్తూ అయ్యప్ప స్వామి శరణు ఘోషల నడుమ కన్య స్వాముల పూజలతో ఘనంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కనులు విందుగా జరిగిన ఈ పడిపూజలో పరకాల ప్రాంత అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.పూజ అనంతరం 9వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యమునా హొటల్ సంపత్, కుక్కల విజయ్ , సిద్ధ శెట్టి రాజు, ఏదుల రమేష్ ,నామాల ప్రవీణ్ కుమార్ , ఏండిగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టి టి యు ఆధ్వర్యంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌కు సన్మానం



మద్నూర్ /జనవరి 02(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం టి. టి. యు ఉపాధ్యాయ యూనియన్ సభ్యులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు సన్మానం చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి విద్య, అభివృద్ధి తదితర అంశాలు మాట్లాడటం జరిగింది. కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందె విధంగా ప్రణాళిక బద్దంగా దృష్టి వహించి విద్యార్థులకు ప్రయోజకులు గా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. టి. టి. యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ తో పాటు జుక్కల్ మండల యూనియన్ నాయకుడు కె. సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులకు పోటెత్తిన వాహనదారులు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 2 (అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని పెట్రోల్ బంక్ లకు వాహనదారులు పోటెత్తారు. దేశవ్యాప్తంగా ట్రక్కు డ్రైవర్ల మెరుపు ఆందోళనకు దిగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇంధనం దొరకదేమోనని వాహనదారులు ముందు జాగ్రత్తగా ఫుల్ ట్యాంక్ చేయించుకునేందుకు బారులు తీరారు. దీంతో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టి బంకులను మూసేశారు. కొంతమంది వినియోగదారులు క్యాన్లు పట్టుకొని వచ్చి ఇంధనం కోసం పడిగాపులు పడ్డారు. హిట్ అండ్ రన్ కేసుల్లో కఠిన శిక్షలు పడేలా కేంద్రం చట్ట సవరణ చేసింది. వాహనంతో ఢీకొట్టి పారిపోతే, ఆ కేసులో పదేళ్ల జైలు శిక్ష లేదా రూ. 7 లక్షల జరిమానా విధించేలా సవరణలు చేసింది. ఈ సవరణను ప్రైవేట్ వాహనాల యజమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ట్రక్, లారీ, క్యాబ్, ట్యాంకర్ల డ్రైవర్లు సమ్మెలో పాల్గొన్నారు. పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందేమోనని వాహనదారులు అప్రమత్తమై పెట్రోల్ బంకులకు పరిగెత్తారు. కాగా సాయంత్రానికి డ్రైవర్లు సమ్మె విరమించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పేదలకు ఎంపీ నామ ఆర్థిక చేయూత..

**ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఇరువురికి రూ.3 లక్షల విలువైన రెండు ఎల్వోసీ చెక్కులు అందజేత..**



ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత లభించింది. ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ వల్ల ఒక్కొక్కరికి రూ. 1.50 చొప్పున ఇరువురికి రూ. 3 లక్షల విలువైన రెండు ఎల్వోసీ చెక్కులు మంజూరయ్యాయి. ఖమ్మం కవిరాజ్ నగర్ కు చెందిన కోట మంగమ్మ కు రూ. 1.50 వేలు, కారేపల్లి కి చెందిన కొనకండ్ల స్వాతికి మంజూరైన రూ. 1.50 విలువైన ఎల్వోసీ చెక్కులను మంగళ వారం ఖమ్మం లోని ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. మంగమ్మకు సంబంధించిన ఎల్వోసీ చెక్కును వారి కుమార్తె కావ్యశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్, దామ వీరయ్య, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ కమిటీ సభ్యురాలు చింతల చెర్వు లక్ష్మి , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి



ములుగు/నాగారం వెంకటాపురం/జనవరి 2/ అక్షరం న్యూస్:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అడ్డూరి బాబు,తహశీల్దార్ సమ్మయ్య లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పాత్రాపురం, రామచంద్రాపురం,ఎదిర,గ్రామపం చాయతీలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఉపాధి పనుల కోసం గ్రామం విడిచి వెళ్ళిన వారు సైతం ఆరవ తేదీ లోపు ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకునే అవకా శాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జడ్పీటిసి పాయం రమణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సర్పంచ్అట్టం సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం సాతాని గూడెం, ముచ్చర్ల ఊట్కూరు తాళ్ల గూడెం గ్రామాలలో జరిగిన

ప్రజా పాలన గ్రామ సభలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, ప్రజలను ఎక్కువసేపు నిరీక్షించకుండా, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను అధికారులే స్వయంగా పూర్తిచేయాలని, వెంటనే వారికి రసీదు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణప్రజల ఆకాంక్షల మేరకు అధికారం చేపట్టిన కేవలం నెల రోజులలోపే దరఖాస్తుల ప్రక్రియ చేపట్టిందని, దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పథకాల అమలు జరుగుతుందని, ఈనెల 6వ తారీకునే కాకుండా మిగతా రోజులలో కూడా దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పేదరికం అనేది లేకుండా చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని, పేర్కొన్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇది దొరల తెలంగాణ కాదని ప్రజల తెలంగాణ అని, సామాజిక తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని, ప్రజలందరి కోరిక మేరకు మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పథకాలను ప్రకటించిందని, ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధికారులు, తాసిల్దార్ ఎంపీడీవో, ఎండిఓ, ఏఈఓ మరియు అనధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కె పతే మహమ్మద్, ఏపూరి మహేందర్,జగన్నాథ రెడ్డి, దమ్మాలపాటి సత్యం, సరిరాం నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, సత్తి వీరబాబు సిరిపురపు రవి, గుజ్జర్లపూడి రాంబాబు, గోపిరెడ్డి, ఊట్కూరు ఎంపీటీసీ హేమలత, మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, కేసర నరసింహారెడ్డి కేసర పురుషోత్తం రెడ్డి, దుద్దుకూరు నాగేశ్వరరావు సంద్ర వెంకటేశ్వర్లు ,సూర నాగేశ్వరరావు పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య పుచ్చకాయల సత్యనారాయణ, రాయల లక్ష్మయ్య, రాయల రామకృష్ణ, దాసరి శ్రీను మేకపోతుల మహేష్,కోల వెంకటేశ్వర్లు మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను ఆలస్యం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

- **కొత్త రేషన్ కార్డులను తప్పకుండా ఇస్తాం..**
- **చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్**









మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి2, (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ పథకాలను ఆలస్యం చేయకుండా వేగంగా పనులు జరిపించాలని నిర్ణయం ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల16వ వార్డులో నిర్వహిస్తున్నా ప్రజాపాలన కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే వివేక్ పర్యటించారు.అయితే పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో జరుగుతున్నా ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తు స్వీకారంలో ఆ రోజు ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను వేగంగా అమలు చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నాట్లు తెలిపారు.ఆ నేపథ్యంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్య శ్రీ-10 లక్షలకు పెంపు అనే రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాట్లు వెల్లడించారు.అలాగే 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని దాన్ని కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తామన్నారు.దాంతో అభయహస్తంకు ధరఖాస్తు అందరూ చేసుకునేల ప్రతి ఒక్కరు బాధ్యతగా చూడాలని తెలిపారు.ముఖ్యంగా ఎవరైనా ఆ దరఖాస్తులు చెయ్యని వారు ఉంటే వెంటనే వాళ్ల ఇంటికి అధికారులు వెళ్లాలని ఫోన్ చేసి వాళ్లతో మాట్లాడలని ప్రకటించారు.ఆ సమయంలో అభయ హస్తం ధరఖాస్తులను ఆ ప్రజా పాలన ప్రోగ్రాంలో ఎమ్మెల్యే వివేక్ స్వీకరించారు.ఆ కార్యక్రమంలో పట్టణ మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కల,డిఆర్డిఏ శేషాద్రి,మున్సిపాలిటీ కమిషనర్ వెంకటనారాయణ,టీపీసీసీ కార్యదర్శి పి.రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు,గోపతి రాజయ్య,సీనియర్ నాయకులు ఎండి.అబ్దుల్ అజీజ్,వార్డు కౌన్సిలర్,వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,మున్సిపాలిటీ అధికారులు,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు లాడెన్,ఆర్పీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకరాజు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి ఖమ్మంను అభివృద్ధి పథంలో నడిపిస్తా...

- **రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)

రాబోయే కాలంలో ఖమ్మం నగరాన్ని అభివృద్ధి పరిచి సుందరంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేడు జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నన్ను పిలిచి తమ మద్దతు ప్రకటించి నా విజయానికి కృషి చేసినందుకు గాను జమాఅతె ఇస్లామి హింద్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నికలకు ముందు నేను మీకు ఇచ్చిన వాగ్దానాలన్నీ తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ఈ సంస్థ యొక్క సుదీర్ఘ కాలప్రాయం మతం కోసం ప్రజల కోసం మైనార్టీ వర్గాల అట్టడుగు వర్గాల సంక్షేమం కొరకు చేస్తున్న సేవ చాలా అభినందనీయం. లౌకిక భారతదేశంలో అన్ని మతాలకు అన్ని జాతులను ఏకతాటిపై నిలిపే నిలయం మీరు చేసే సేవలు అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అన్నారు. అనంతరం జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామి హింద్ సాంఘిక ధార్మిక స్వచ్ఛంద సంస్థని గత 75 సంవత్సరాలుగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సాంఘిక, సామాజిక సేవ మరియు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడంతో పాటు సమాజంలో శాంతి సోదర భావాన్ని పరమత సహనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తుందన్నారు అంతేకాక సమాజం నుండి పేదరికాన్ని చెడులను రూపుమాపేందుకు కూడా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ సభ్యుల జమిల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, అబ్దుల్ ముజీబ్ ,యూసఫ్ షరీఫ్, గౌస్ ,నిజాముద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్ బీ, ఖాసిమ షాహిన్, సభ్యులు గౌసియ, నస్రీన్ , హాజిరా, సీమ అతహర్ , అఫ్‌రోజ్, సమీన, ఆరిఫా, జాహెరా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు అమెర్ ఒసామా, పట్టణ అధ్యక్షులు మతీన్, గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షురాలు ఖదిజతుల్ కుబ్రా , సెక్రటరీ సీమా నాజనీన్, యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం,

డేర్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ అన్వర్, వి6 ఖదీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జావిద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, హుస్సేన్,అశ్రేఫ్,అజీమ్, ముక్తార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గోన్నారు.

## పరామర్శ



కరీంనగర్ / చిగురుమామిడి, /జనవరి 02,(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ రజక సంఘం అధ్యక్షుడు చట్ల కనకరాజు మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో మంగళవారం రోజు జడ్పీటీసీ గీకురు రవీందర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని ధైర్యంగా ఉండాలంటూ గీకురు రవీందర్ సూచించారు. మృతురాలికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.వీరివెంట డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, వార్డు సభ్యులు గంప తిరుపతి, మేడుదుల కొమురయ్య, బీసీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మామిడి చంద్రమౌళి, నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి, చట్ల మొగిలి, లక్ష్మయ్య, దుడ్డెల చొక్కయ్య తదితరులున్నారు.

## మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక వితరణ..

### సహాయం చేయడానికి మంచి మనసు ఉండాలి బీపీ నాయక్...



ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్)
బోనకల్: మండల కేంద్రంలోని మాణిక్యమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బీపీ నాయక్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ఈ నూతన సంవత్సరంలో కూడా సవ్వాళ్లను ఎదుర్కొంటూ ధైర్యంగా ప్రతి ఒక్కరు విజయం సాధించాలని అభిలాషించారు. ట్రస్ట్ అధినేత అంతోటి శివ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు పొందారని ఆలయ నిర్మాణం లో ఉన్న చర్చి పనులకు ఆర్థిక వితరణ చేస్తూ మరోసారి పెద్దమనసు చాటుకున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ నిర్వాహకులు, మహిళలు, ట్రస్ట్ ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమాన్ని పర్శిలించిన తహసీల్దార్



మద్నూర్ /జనవరి 02(అక్షరం న్యూస్ -కామారెడ్డి )
మద్నూర్ మండలం లోని మెనూర్, కొడ్చిరా గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. గ్రామ పంచాయతీ ఆవరణలలో దరఖాస్తు ఫరాలను సంబంధిత అధికారులు స్వీకరించడం జరిగింది. మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ స్థానిక సర్పంచుల సమక్షంలో ప్రజల నుండి ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. తహసీల్దార్ ముజీబ్ మాట్లాడుతూ ప్రజలకు సౌలభ్యం కొరకు గ్రామ స్థాయిలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా ఆందోళనలు తీస్కోకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు. అధికారులు ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను క్షుణంగా పర్శిలించి వారికి ప్రజా పాలన దరఖాస్తు ద్వారా వచ్చే రసీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రసీదులను మంచిగా భద్ర పర్చుకోవాలని కోరారు . డిసెంబర్ 28 నుండి జనవరి 06 వరకు గ్రామ పంచాయతీలా ఆధ్వర్యంలో ప్రజా పాలన దరఖాస్తులు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మెనూర్ గ్రామంలో సర్పంచ్ విట్టల్ గురూజీ, ఎంపీటీసి మందాకిని శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు సురేష్ జుబ్రే, మేరాజ్, సాయిబాబా తదితరులు , కొడ్చిరా గ్రామంలో సర్పంచ్ సంతోష్ పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.

## మార్కెట్ నిర్మాణంలో అవకతవక లపై మంత్రి పొంగులేటి సీరియస్...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 2 /అక్షరం న్యూస్ :/
ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి పరిధిలో నిర్మాణం జరుగుతున్న మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనులపై మంత్రి అధికారులపై సీరియస్ అయ్యారు. అర్హత లేని వ్యక్తులుకు ఎలా సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారని మార్కెటింగ్ శాఖ అధికారులును ప్రశ్నించారు. నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి నిర్మాణం జరపడంతో పాటు ఇష్ట రీతిన పనులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలకు చెందిన ఒక రూపాయి కూడా వృధా కానివ్వమని అన్నారు. గతంలో ఇక్కడ కూడా మట్టి కొండలను కరగదీసి సొమ్ము చేసుకున్నారని ప్రజలు చెప్తున్నారని ఎత్తుగా ఉన్న కొండలను తొలగించి మరల ఫీలింగ్ చేసేందుకు గ్రావెల్ ఎందుకు తోలుతున్నారని ప్రశ్నించారు. తప్పకుండా మార్కెట్ లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామన్నారు. విచారణలో తేలిన వారిని వదిలిపెట్టేది లేదు అన్నారు. భూముల ఆక్రమణపై అనేక దరఖాస్తులు వచ్చాయని వాటన్నిటినీ విచారిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో రైతుల భూములు సర్వే చేసి వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని తాహసీల్దారును మంత్రి ఆదేశించారు. ఖమ్మం నగరంలో ఇటీవల కార్పొరేటర్ అడ్డగోలు వ్యవహారం చేశాడని 59 జీవో కింద అక్రమంగా 429 గజాలు రెగ్యులరైజ్ చేసుకున్న సంగతి మీడియా ద్వారా బయటికి వచ్చిందని దాంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుందన్నారు. అవినీతి అక్రమాలపై జిల్లా ప్రజలు కలెక్టర్ కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అనంతరం నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను జేఎన్టీయూహెచ్ కళాశాల ప్రతిపాద స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విపి గౌతమ్ సర్పంచ్ సుభద్ర మార్కెటింగ్ శాఖ ఈఈ రంగు లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్ బండి జగదీష్ మల్లారెడ్డి హరినాధబాబు తమ్మినేని నవీన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## మణికొండలో ప్రజా పాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ప్రజా పాలనలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మణికొండ మున్సిపాలిటీ 15 వ వార్డులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పాల్గొని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ ఫాల్గుణ్ కుమార్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, కౌన్సిలర్స్ బుదోళ్ల కావ్య శ్రీరాములు, వసంత్ చౌహన్, పద్మారావు, నవీన్ కుమార్, శైలజ, మున్సిపాలిటీ డీఈ, ఏఈ సంబంధిత అధికారులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుదోళ్ల శ్రీరాములు, హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టం మేరకే పాలన...

- ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆరు
- గ్యారంటీ లు అమలు చేస్తాం...
- బిఆరెస్ పాలన లో అభివృద్ధి అంతా డొల్ల...
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)
ఎన్ని అంవతరాలు ఎదురైనా ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ వీపీ గౌతమ్ సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. అదేవిధంగా ఓ మహిళతో ప్రభుత్వం అందిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ మంచిగా ఉందా అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. మీ ఇంటికే వచ్చి దరఖాస్తులను అందిస్తున్నారా, డబ్బులు అడిగారా అని కునుక్కొన్నారు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. తనకు చాల సంతోషంగా ఉందని, తను నివసిస్తున్న ఇళ్లు ఇందిరమ్మ ఇచ్చిందేనని తెలిపింది. దరఖాస్తులను ఇంటికి వచ్చి అందించారని, ఎవ్వరు డబ్బులు అడగలేదంటూ మంత్రికి వివరించింది. అనంతరం మంత్రి ప్రసంగించారు... ప్రజలేవ్వరు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకే తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 7న కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వెంటనే 6గ్యారెంటీలకు చట్టబద్ధతను కల్పిస్తూ సీఎం రేంత్ రెడ్డి తొలి సంతకం చేశారన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను ప్రజలకు అందిచానుని, మిగిలన వాటిని 100రోజుల్లో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ముఖ్య ఉద్దేశం పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యం అన్నారు. ఇందుకోసం చిత్తశుద్ధితో పనిచేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు సిద్ధంగా ఉన్నామన్నారు. స్వయంగా తాను మేడిగడ్డను సందర్శించానని అక్కడ అంకా డొల్లతనం తప్ప ఏమి లేదన్నారు. గత ప్రభుత్వంలో పాలేరునియోజకవర్గానికి 900వందల డబుల్ బెడ్రూంలను మాత్రమే ఇచ్చారన్నారు. కానీ కేసీఆర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, కిరణ కుమారెడ్డిలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉండగా ఉన్న ఇంటిని కూల్చి ప్రజల సొమ్ముతో ప్రగతిభవన్ను అత్యంత సుందరంగా నిర్మించుకున్నారన్నారు. పదిసంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ధ్వసం అయ్యిందని, అక్షరాల 6.71లక్షల కోట్లను అప్పులు చేశారన్నారు. ఈ తప్పులను అసెంబ్లీ సాక్షిగా బైటపెడితే వాటిని తప్పి పుచ్చుకునేందుకు పోట్ల గిత్తలా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలుదువ్వుతున్నారని, దుయ్యబట్టారు. వీటన్నింటిని అధిగమించి ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అనులు చేయదు జరుగుతుందన్నారు. అనంతరం ప్రజాపాలన కౌంటర్ల వద్ద ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఏమైన సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, ధరావత్ రామ్మూర్తి నాయక్, కాంగ్రెస్ యువ నాయకుడు తమ్మినేని నవీన్, జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, బైరు హరినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్ )
ప్రతి పేదింటికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలను అర్హత మేరకు అందిస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం, తిరుమలాయపాలెం మండల కేంద్రం, నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సభలలో ముందస్తుగా ప్రజా పాలన కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల వద్దకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం వచ్చి, దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు గంటలలోపే 6 గ్యారంటీలకు కేబినెట్ తో చట్టబద్ధత కల్పించినట్లు ఆయన అన్నారు. 48 గంటల లోపే ఇచ్చిన 6 గ్యారంటీలలో 2 గ్యారంటీలను అమలుపర్చినట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని, అదే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని ఆయన అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని, జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు, వ్యవసాయ కూలీలకు అందించనున్న ఆర్థిక సహాయంకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు పథకాల లబ్ది చేకూరుస్తామని ఆయన అన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా మంచి పరిపాలన అందిస్తామని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా అందరికి మంచి చేస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 347 గ్రామ పంచాయతీల్లో, 60 వార్డుల్లో 2 లక్షల 8 వేల 400 మంది కుటుంబాలకు గాను ఒక లక్షా 89 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు ముందస్తుగానే దరఖాస్తు ఫారాలు పూర్తి ఉచితంగా ఇంటి వద్దనే అందజేసినట్లు ఆయన అన్నారు. రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేయవచ్చన్నారు. రైతు భరోసా క్రింద కౌలు రైతులకు, పాస్ బుక్ లేని వారు దరఖాస్తు చేయవచ్చని, సందేహాలు ఉంటే కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ట్రాన్స్ కో ఎస్ఇ సురేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ హామీలు అమలే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
- మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు
- ప్రజాపాలన దరఖాస్తులు బయట డబ్బులు పెట్టి జిరాక్స్ కాపీలు తీసుకోకూడదు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 02 (అక్షరం న్యూస్)
తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడుతూ 100 రోజుల్లో అభయహస్తం ఆరు గ్యారంటీలు అమలు చేసి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తన్నాని అన్నారు. ప్రభుత్వం అమలు పరచనున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబం లబ్ధిపొందాలని వారు ఆకాంక్షించారు. దరఖాస్తుతో రేషన్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ జతపరచాలని స్పష్టం చేశారు. దరఖాస్తులోనిమొదటి పేజీలో కుటుంబ సభ్యులు పూర్తి వివరాలు పూరించాలన్నారు. ఆరుగ్యారెంటీ హామీలను పొందేందుకు గడులలో రైట్ టిక్ మార్క్ చేయాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మామిడి సతీష్, ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు, ఎంపిటిసి పుప్పాల కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పాశం సమ్మయ్య, పత్రి కనుకయ్య, రాగుల పర్శరాములు, దుంబాల నరసయ్య, దుంబాల శ్రీను, గుడాల మహేష్, బనుక సంపత్, తుమ్మ రాజు, యాళ్ల సుధాకర్ రెడ్డి, గట్టు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్

తెలంగాణ శాసన సభ ఎన్నికలో రాజేంద్రనగర్ నియోజకవర్గం వర్గం నుండి ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మణికొండ మున్సిపాలిటీ ఫోటో గ్రాఫర్ అసోసిషన్ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక సమావేశం





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ : ఆశ్రమ పాఠశాలలు ,వసతి గృహాలు, పి ఎం హెచ్ హాస్టల్స్ లో పదవ తరగతి చదువు చున్నా గిరిజన బాల, బాలికలు ముఖ్యంగా స్లో లెర్నర్, ఈ గ్రేడ్ ఉన్న బాల, బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ శ్రద్ధ కనబరచి, ఇప్పటినుండే పదవ తరగతిలో 10/10 గ్రేడ్ వచ్చేలా సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎంలు, వార్డెన్లు చొరవ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళ వారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఇల్లందు డివిజన్ ఏటీడీవోల పరిధిలోని హెచ్ఎం, వార్డెన్ లతో రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ముఖ్యంగా ఇల్లందు డివిజన్ పరిధిలోని 13 ఆశ్రమపాఠశాలలు,03 హాస్టల్స్, 07 పీఎంహెచ్ హాస్టల్స్ లో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ,పిల్లలు 100% హాజరయ్యే విధంగా కృషి చేయాలని ,అలాగే సబ్జెక్ట్ టీచర్లు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని, ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు వంద రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్ టెస్ట్, వారం వీక్లీ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, అలాగే సులభ పద్ధతిలో ఇంగ్లీషు ,లెక్కలు విద్యార్థుల చేత చేయించడానికి రూపొందించిన వీడియో గ్రాఫ్ ను తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని, ముఖ్యంగా ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు అందరూ తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్, ముఖ్యంగా కంప్యూటర్, సిసి కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలని అలాగే కంప్యూటర్, ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్ను నామినేట్ చేయాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పదో తరగతిలో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ,సబ్జెక్ట్ టెక్ట్స్ బుక్స్ ఇప్పటికే సరఫరా చేసినందున ప్రతిరోజు విద్యార్థిని, విద్యార్థుల చేత వారికి అర్థమయ్యే రీతిలో చదివించాలని, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకొని ప్రత్యేకమైన మెనూ ప్రకారము పౌష్టికారమైన ఆహారం అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ,అందుకు వార్డెన్లు ప్రతిరోజు మెనూ సక్రమంగా అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మాత్రం 10/10 రిజల్ట్ వచ్చేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. ఇల్లందు ఏ టి డి ఓ పరిధిలోని కొన్ని ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో త్రీఫేస్ కరెంటు సమస్య మరియు చిన్న చిన్న మరమ్మత్తులు ఉండడం వలన విద్యార్థిని, విద్యార్థులకు రాత్రిపూట చదువుకోవడానికి చాలా ఇబ్బంది కలుగుతున్నదని, ఏటీడీవో రూపా దేవి పిఓ దృష్టికి తీసుకొని వెళ్లగా ఎక్కడ సమస్యలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు వీలైనంత తొందరగా సమర్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినికి పివో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎమ్ఓ రమణయ్య, ఇల్లందు ఏటిడిఓ రూపా దేవి జి సి డి ఓ అలివేలు మంగతాయారు, రమణమూర్తి, పోశాలు, హెచ్ఎంలు , వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు తప్పనిసరిగా గిరిజనుల చెంతకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ : ఆదివాసి గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు మరియు గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేయుచున్న మనం వారి సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి వారి మన్ననలు పొందినప్పుడే వారి జీవితానికి మార్గదర్శకులుగా అవుతామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం యూనిట్ అధికారులు, సిబ్బంది యొక్క శుభాకాంక్షలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ మారు మూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల గిరిజనుల సంక్షేమం కొరకు ఐటిడిఏలు మరియు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు,ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలు నెలకొల్పడం జరిగిందని, వారి సంక్షేమం కొరకు పనిచేస్తున్న మనం వారికి చెందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయాలని, అలాగే గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పని చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించేలా చూసి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు వచ్చేలా చూడాలని, గత సంవత్సరం చేసిన అభివృద్ధి పనులు ఈ సంవత్సరం ఒక లక్ష్యం పెట్టుకొని ప్రతి నిరుపేదలైన గిరిజనులకు అందించడానికి మన వంతు కృషి చేయాలని, వారికి చెందవలసిన వనరులు ఏవి వృధా కాకుండా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా అందే విధంగా ప్రతి యూనిట్ అధికారి వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి ఫలాలు తప్పనిసరిగా గిరిజనుల చెంతకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గిరిజనులు వారి పనుల నిమిత్తం ఐటిడిఏ కార్యాలయానికి వచ్చినప్పుడు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వారిని పలకరించి వారికి కావలసిన పనులు చేసి వారి యొక్క అభినందనలు పొందాలని ఆయన తెలుపుతూ యూనిటీ అధికారులకు , సిబ్బందికి మరి ఒకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఎం జిసిసి విజయ్ కుమార్, ఎస్ ఓ సురేష్ బాబు ,ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ,ఏసీఎంవో రమణయ్య, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ , టి ఆర్ సి ఓ (గురుకులం) టి. వెంకటేశ్వర రాజు,మరియు ఏటీడీవోలు, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ ఫైనల్ కి చత్తీస్ఘడ్ జట్టు

**రసవత్తరం నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 2/ అక్షరం న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో కుంట స్పోర్ట్స్ క్లబ్, వైఎంసిసి ఇల్లందు జట్లు క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించాయి. మంగళవారం రోజు జరిగిన ఉదయం మ్యాచ్ లో న్యూ స్టార్స్ జట్టు తో తలపడిన వైఎంసిసి( ఇల్లందు )జట్టు నిర్ణీత 13 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 145 పరుగులు చేశారు. ఈ జట్టులోని జవ్వాజి వెంకట శివ చరణ్ 8 ఫోర్లు,1 సిక్స్ సాయం తో 41 బంతుల్లో 53 పరుగులు చేసాడు. 146 పరుగుల లక్ష్యం సాధించటానికి న్యూ స్టార్ జట్టు బాట్స్మన్ తీవ్రంగా ప్రయత్నం చేసారు. న్యూ స్టార్ జట్టు లోని వంశి 21 బంతుల్లో 42, పాషా 25 బంతుల్లో 34 పరుగులు సాధించినా చివరకు 10 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. అర్ధ సెంచరీ సాధించిన వెంకట శివ చరణ్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త ఇండస్ట్రియల్ లిస్ట్ బి.హరిచంద్ర నాయక్ అందజేశారు.మధ్యాహ్నం జరిగిన మరో మాఎ.1యచ్ లో కుంట స్పోర్ట్స్ క్లబ్( చత్తిస్ గడ్) , భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కుంట జట్టు నిర్ణీత 17 ఓవర్లలో 149 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ఆకాష్ సింగ్ నాగ్ 2 సిక్సు,3 ఫోర్లు సాయం తో 28 బంతుల్లో 41 పరుగులు సాధించాడు. విజయానికి 150 పరుగులు చేయాల్సిన భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ జట్టు 16.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 82 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు.41 పరుగులు సాధించిన ఆకాశ సింగ్ కు ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ మేన్ ఆఫ్ ది మ్యాచ్అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ల బాలయోగి, కన్వీనర్ సలీం,ఎస్ డీ పాషా,గోపి, విజయ్ చందు, సుంకర శేషుబాబు, పామరాజు తిరుమల్ రావు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు




# తెలుగు మహాసభలకు కవి, రచయిత, గాయకుడికి ఆహ్వానం

కరీంనగర్/చిగురుమామిడి/జనవరి 02(అక్షరం న్యూస్)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరంలోని ఆంధ్ర సారస్వత పరిషత్,శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో 5,6,7 వ తేదీలలో శ్రీ నారాయణ భట్టు కళావేదికలో నిర్వహించబడుతున్న. 2 వ తెలుగు మహాసభలకు చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ వాస్తవ్యులు అయిన ప్రముఖ కవి, రచయిత,గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం అందింది.కవి రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వానం అందడం పట్ల గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఇట్టి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ మాట్లాడుతూ కవిగా వారి రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకువెళ్తుండడం శుభసూచకం అన్నారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాజశేఖర్ రెడ్డి కవిగా గుర్తింపు పొందడం మా గ్రామంతో పాటు మండలానికి కూడా గర్వకారణం అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రకళ, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దారవేని మొండయ్య, రావుల సువర్ణ చారి,నాయకులు కల్వల రాజేశ్వర్ రెడ్డి,కల్వల సంపత్ రెడ్డి, సింగిరెడ్డి శంభురెడ్డి,,గట్టు సంపత్, దేవునుగూరి సదానందం,బత్తిని రాజు,బొమ్మగాని మధుసుధన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా జన నేత "పొదెం వీరన్న" జన్మదిన వేడుకలు

**సరోజిని వృద్ధాశ్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ""పొదెం వీరయ్య "" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్: ఈరోజుప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం తపించే నాయకుడు, భావితరాలకు స్ఫూర్తిదాత, టిపిసిసి ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా. వీరయ్య జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో స్థానిక సరోజినమా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ప్రజా సమస్యలను తీర్చడానికి నిరంతరం పరితపించే వ్యక్తి వీరయ్య ని, 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంతో మందికి సహాయకుడిగా, తన రాజకీయ జీవితం భవిష్యత్ తరాల వారికి దిక్సూచిగా ఉండేలా నడుచుకునే వ్యక్తి వీరయ్య నిజాయితీకి నిలువుద్దనలాంటి పొదెం వీరయ్య ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు నాయకులు మాట్లాడారు. ఈ అన్నదాన కార్యక్రమంలో....సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దలు దొడ్డిపట్ల సత్య లింగం, రౌతు నరసింహారావు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఆర్కే షాపింగ్ మాల్ అధినేత దొడ్డిపట్ల కోటేష్, లక్ష్మీ ప్రసన్న రెసిడెన్సి అధినేత ధనకొండ ప్రసన్నకుమార్, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహ దర్శనం కోసం క్యూ కడుతున్న జనం

- సాలగ్రామ తీర్థం తీసుకుంటే చాలు ఎటువంటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందని భక్తుల విశ్వాసం...
- వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిత్యం వస్తున్న భక్తులతో సందడిగా మారిన కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 2/ అక్షరం న్యూస్ : కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో మార్గశిర బహుళ షష్టి ని పురస్కరించుకొని ఈరోజు సాలగ్రామమూర్తికి నవ కళాశాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించడం జరిగినది. ఇక్కడ అభిషేక జలం తీసుకున్న తర్వాత అనతి కాలంలోనే ఎన్నో మార్పులు వస్తున్నాయని భక్తుల విశ్వాసం . అందుకే ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి ముందుగానే వచ్చి స్వామి వారి అభిషేకం లో పాల్గొంటున్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, సాలగ్రామమూర్తికి ముడుపులు కట్టి ఆర్తితో వేడుకుంటే ఎటువంటి కష్టాన్నయినా నెరవేరుస్తాడని ఇదే స్వామి ఉన్నారని చెప్పడానికి నిదర్శనమని ప్రధానార్చకులు డా.కృష్ణ చైతన్య స్వామి అన్నారు. అందుకే సుదూర ప్రాంతాల నుండి ప్రతినిత్యం అధిక సంఖ్యలో భక్తులకు ఇక్కడ వస్తుంటారని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతినిత్యం ఉచితంగా అన్న ప్రసాదాన్ని కూడా అందిస్తున్నామని అన్నారు. డాక్టర్లకు కూడా లొంగని అనేక రోగాలు కల్పవృక్ష నారసింహ దర్శనంచే నయమయ్యాయని భక్తులు చెప్పడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించినదని అన్నారు. ఆర్తితో పిలిస్తే ప్రహ్లాదున్నే కటాక్షించాడు ఈ లక్ష్మీనారసింహుడని అటువంటి పరంధాముని దర్శనం నేడు మనందరికీ కలగాలనే సంకల్పంతో తీసుకున్న నిర్ణయమే కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమానికి పునాదులు వేసిందని లోక క్షేమం కొరకు గడపగడపలో లక్ష్మీ నారసింహని అనుగ్రహం ఉండాలని అందుకే ప్రతినిత్యం పల్లెల్లో పర్యటన చేస్తూ వారిని ధార్మిక చింతన వైపు మరల్చి దైవానుగ్రహం ప్రతి ఒక్కరికి కలగాలని ప్రయత్నం చేస్తున్నది శ్రీ నృసింహ సేవా వాహిని సంస్థ అని అన్నారు. సామాజిక సేవతో పాటు ధార్మిక సేవను గ్రామాలలో నింపుతున్న నృసింహ సేవా వాహిని బృందానికి పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, వేదపండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతో ప్రజలకు సంక్షేమ పథకాలు : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : ప్రజా పాలన కార్యక్రమంతో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ అవుతాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజ పాలనా కార్యక్రమంలో భాగంగా 16 వ వార్డ్ లోని భాగ్య నగర్ కమ్యూనిటి హాల్ వద్ద ఏర్పాటుచేసిన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ హాజరయ్యారు. మేనేజర్ వేణు గోపాల్ రెడ్డి, ఎస్ఈ శివానంద్, డిఈ యాదయ్య, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి అయోధ్య రాముడి అక్షింతలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : ప్రతి ఇంటికి అక్షింతలతో పాటు అయోధ్య రామాలయం ఫోటో, కర్ర పత్రం, పంపిణీ చేయడం జరుగుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అయోధ్య శ్రీ రాముని అక్షింతలను శ్రీ రామా జన్మ భూమి తీర్థ క్షేత్ర బాధ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అయోధ్య మందిరం నుండి బలరాముని అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తోకల కరుణాకర్ రెడ్డి, నవర్ మురళీదర్ రెడ్డి, బొమ్మరాజు నర్సింహ, నాగరాజ్ పంతులు, మహేందర్ రెడ్డి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

మార్కండేయనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఇరుముడి పూజలు.



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్వామియో శరణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు మంగళవారం దేవాలయంలో ఇరుముడులు కట్టుకోని శబరిమల యాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం శశరణం అయ్యప్ప శరణం ఘోషతో మారుమోగింది. గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి అధ్యక్షులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, కోటా శ్యామ్‌కుమార్, శిరందాస్ నరేందర్, శిరందాస్ ప్రభాకర్, నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్‌కుమార్, మల్లేష్, చిన్నబాయి, పున్న యాదగిరి గురుస్వామి, నాగిరెడ్డి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, మహేష్ గురుస్వామి, శ్రీనుగౌడ్ గంట స్వామి, వీరేష్ గంటస్వామి, నాని కత్తిస్వామి, హరీష్ కత్తిస్వామి, ప్రవీణ్ స్వామి, విగ్నేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు 26 మున్సిపాలిటీలతో పాటు 46 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు :

ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి...
ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితం...
జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...



భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 2/అక్షరం న్యూస్ :
పంచాయతి, మున్సిపల్ వార్డుల్లో నిర్భహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు రిజిష్టర్ లో నమోదులు చేస్తూ జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎదురయ్యే సమస్యలను సిబ్బంది నివృత్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రతి దరఖాస్తులో ఇచ్చిన అన్ని కాలాలు పూర్తి చేయాలని చెప్పారు. దరఖాస్తులోలు ఖాళీలు ఉంటే ఆయా లబ్ధిదారులను వివరాలు అడిగి సమగ్ర సమాచారం నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల గ్రామసభల్లో ప్రజలు ఇచ్చే దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 4వ రోజు 75 గ్రామ పంచాయతీల్లోను, 3 మున్సిపల్ వార్డులలో కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. 52962 గృహాల లబ్ధిదారుల నుండి 51484 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా హెల్ప్ డెస్క్ లు, ప్రభుత్వ సిబ్బంది ద్వారా తగు సలహాలు, సూచనలతో పాటు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పాటు ప్రజలు ఇచ్చే ఇతరత్రా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు రెండు షిప్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. 5వ రోజున అనగా 3వ తేదీన యధావిధిగా నిర్దేశించిన షెడ్యూల్ జరుగుతాయని చెప్పారు. 5వ రోజు 26 మున్సిపాలిటీలతో పాటు 46 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరుగుతాయని చెప్పారు. ఆయా వార్డులు, పంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితంగా అందించినట్లు చెప్పారు.

## రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలి : పూలపల్లి కృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారి ఆర్మీ అధికారులు బంద్ చేయడానికి అన్ని గుంతలుగా రోడ్డు తవ్వారని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆర్మీ వాళ్లను అడిగితె కమిషనర్ కి అప్లికేషన్ పెట్టుకొని కమిషనర్ త్రోగా లెటర్ ఇవ్వమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్ కుమార్, ఏ బ్లాక్‌అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, విష్ణు, శంకర్, శివ, మక్బూల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందజేశారు.

## ఉద్యమనేత పిడమర్తి రవిని సన్మానించిన ఉద్యమకారులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.02/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం విచ్చేసిన మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమ నేత డాక్టర్ పిడమర్తి రవి ని పూల బొకే అందించి శాలువాతో సత్కారించి స్వాగతం పలికిన కొత్తగూడెం ఉద్యమకారులు .ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్డి. సంపత్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఖలీల్, నాయకులు శివ, శ్రావణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శివాంజనేయ ఆలయంలో రూ.2.40 లక్షల ఆభరణాలను అందించిన శ్రీ శ్రీనివాస సేవా సమితి సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ బుద్వేల్ లోని శ్రీ శివాఆంజనేయస్వామి దేవాలయానికి శ్రీ శ్రీనివాస్ సేవాసమితి ఆధ్వర్యంలో వెండి ఆభరణాలను మంగళవారం అందజేశారు. హనుమంతునితోపాటు శివలింగానికి రూ.2.40 లక్షలతో తయారుచేసిన ఆభరణాలను పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో పెండ్యాల రేణుక, శ్రీనివాస్ పెండ్యాల, ఆదిత్య, అనూష పెండ్యాల, అనిధ్యతో పాటు శ్రీ శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెండ్యాల సాయి మాలిక్ నిహారిక లు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి అక్షింతల పంపిణీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : అయోధ్య రామ మందిరం నిర్మాణం అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయ మందిరంలో కొలువుదిరిన శ్రీ రాముల వారి అక్షింతలు చేరవేసేందుకు మణికొండ మున్సిపాలిటీలోని 19వ వార్డులోని కెపీఆర్ కాలనీ మణికొండ గార్డెన్స్ లో శ్రీరాముల వారి భక్తులు, ఇంటింటికి తిరిగి రాముల వారి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ కావ్య శ్రీరాములు , శైలజ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుదోళ్ల శ్రీరాములు, కో ఆప్షన్ సభ్యులు సిద్ధప్ప, మాజీ వార్డ్ మెంబర్ సభ్యురాలు కే శ్రీ ప్రియ రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి, నాయకులు ఏర్పుల కుమార్, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మి శ్రీ, అందె లక్ష్మణ్, శేషు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఫారాలను ప్రారంభించిన గొల్లగూడెం సర్పంచ్ నారుపోగు వెంకటేశ్వర్లు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్**

**సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలనకు గొల్లగూడెం సకల సౌకర్యాలు ఏర్పాటు..**




ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తులను మంగళవారం గొల్లగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ నారపోగు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 6వ తేదీన శనివారం ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఆరు గ్యారంటీలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గెలిచిన తక్షణమే అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామంలో వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్యం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి చిలుకూరి యాకయ్య, ఉప సర్పంచ్ విలాసాగరం మాణిక్యమ్మ, ఎంపీటీసీ ఇసనేపల్లి ఏసమ్మ, దుండేటి కేశవరెడ్డి, కోడూరు వీర కృష్ణ, బి రెడ్డి ముత్తిరెడ్డి, నల్లగట్ల కృష్ణ, తోటపల్లి సుందర్రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, యువకులు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో అభివృద్ధి : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియొజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకష్ గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చేయడం జరుగుతుందని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆదేశాలతో మంగళవారం రాజేంద్ర నగర్ ఆర్డీఓ.అధికారి ఈ.మల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి మేయర్ బి.జె.ఎం.సి.బుర్ర మహేందర్ గౌడ్ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లడుతూ కిస్మత్‌పూర్ ఒల్డ్ విలేజిలోని రెండు పడకల గది, బాబామ్మ కాలనీలోని ధోభీ ఘాట్ అలీనేషన్, కిస్మత్పుర్ లొని సర్వే నెంబర్ 111 లోని మల్లన్న టెంపుల్, పలు ఇతర సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ మేరకు ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు మేయర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దులా, సినియర్ నాయకులు గోకరి సురెష్ గౌడ్, సంగారెడ్డి, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతలు అందజేత



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : అయోధ్య నుండి తీసుకొచ్చిన శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి పంచుతున్న రామభక్తులు విశ్వనాథ్ , కృష్ణ , ప్రభాకర్ , సురేష్ ,లక్ష్మీనారాయణ , ఉదయ్ చారి, లు మంగళవారం కౌన్సిలర్ ఉషారాణి కి అందజేశారు. శ్రీరాముని అక్షింతలు అందజేసినందుకు వారికీ కృతజ్ఞతలు తెలిపారు.అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఒక చారిత్రాత్మకమైన విషయంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 02/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మనికొండ మునిసిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్

# కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రజలకు సమన్యాయం

## ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 01(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు తెలంగాణ ప్రజల అభయహస్తం అన్నారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం ఓదెల మండలంలోని రూపునారాయణపేట గ్రామంలో "ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాము మరియు అయిదు లక్షల రూపాయల తో ఇందిరమ్మ ఇళు కట్టుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేస్తాము చేస్తామని అదేవిధంగా అదేవిధంగా.కొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తాము అలాగే అభయహస్తం ధరఖాస్తులు అందరూ చేసుకునేల చూడాలి అధికారులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణి ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సత్తయ్య తాసిల్దార్ బి యాకన్నా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ అంకం రమేష్. నీళ్ల శ్రీనివాస్ బొంగోని శ్రీనివాస్ అంబాల కొమురయ్య రెడ్డి రజనీకాంత్ పడాల రాజు నోముల సాగర్ రెడ్డి నిరంజన్ రెడ్డి సంతోష్ రమేష్ భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# గడప గడపకూ అయోధ్య రామ మందిర్ అక్షింతల వితరణ...!

- 21 వ వార్డు కౌన్సిలర్ :నరాల శేఖర్.
- ఉప్పుగడ్డ హనుమాన్ వీధి అధ్యక్షులు : దైత కుమార్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డులోని గడప గడపకూ మంగళవారం శ్రీ అయోధ్య రాములోరి పవిత్ర అక్షింతలను స్థానిక వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్,ఉప్పుగడ్డ హనుమాన్ వీధి అధ్యక్షులు దైత కుమార్ ల అధ్వర్యంలో వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సుమారు 500 సంవత్సరాల తర్వాత శ్రీరాముడు జన్మించిన అయోధ్య లో భవ్య రామ మందిర%శీ% జనవరి 22 తేదీన అయోధ్య రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో భాగంగా స్థానిక ఉప్పుగడ్డ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో ఉప్పుగడ్డ వీధిలో అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలు,ఆహ్వాన పత్రిక, శ్రీరాముని ఛాయాచిత్రం గడపగడపకూ అక్షింతలను వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నేటి నుండి జనవరి 15 వరకు జరుగుతుందని అయోధ్య రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్, ఉప్పుగడ్డ హనుమాన్ వీధి అధ్యక్షులు దైత కుమార్,వి.హెచ్.పి. నాయకులు గడప కిషోర్ రావు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు మోటూరి మధు,సగ్గు శేఖర్, వార్డు ప్రజలు తోట సత్యం, అరేటి సత్యదేవ్, దైత సతీష్,నేరేళ్ల మణికంఠ,సగ్గు రాహుల్,ఎనుగందుల నగేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్య ఖురాన్ పారాయణం లో ప్రతిభ కనబర్చిన తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికలు

- ఖురాన్ పారాయణం పూర్తి చేసిన విద్యార్థినులను సత్కరించిన జమాతే ఇస్లాం మహిళా విభాగం :షహీన్ బేగం

**భద్రాద్రి జిల్లా/పాల్వంచ /జనవరి. 02/అక్షరం న్యూస్:** తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం యందు ఖురాన్ పారాయణం పూర్తి చేసిన విద్యార్థినీలను (హదియా) సన్మాన కార్యక్రమంను జమాతే ఇస్లాం మహిళా విభాగం తరఫున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖురాన్ పారాయణం పూర్తి చేసిన విద్యార్థినులకు సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.కె. నబీబి, జమాతే ఇస్లాం హింద మహిళా విభాగం షహీన్ బేగం, రజియా, ఉపాధ్యాయులు అరబ్బీ జినిర, ఇస్మాత్, జిఐఓ ఆర్గనైజర్ ఆయేషా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






### జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ చీఫ్ ఇంజనీర్లు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.02/ అక్షరం టౌన్ న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం కెటిపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు, 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరావు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ లు వై.వెంకటేశ్వర్లు, వై. వేణుగోపాల్ పాల్గొన్నారు.

### తండ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 01(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని లంబాడి తండ గ్రామంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ బి యాకన్న ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వస్త్రం నాయక్ ఉప సర్పంచ్ నిమ్మ నాయక్ ఎంపీపీ కూనారపు రేణుక దేవి రాజేందర్ పంచాయతీ సెక్రెటరీ ఆశా వర్కర్ తో పాటు గ్రామ పోలీసు అధికారి అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### విద్యా బోధనే కాదు.. సాగు 'బడి'కూడా



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-02(అక్షరం న్యూస్):** విద్యా బోధనా తో పాటు సాగు బడి గురించి క్షేత్ర స్థాయిలో పాఠ్యాంశాలతో పాటు పంటల సాగుపైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర ఆంగ్ల మద్యమా పాఠశాల విద్యార్థులు క్షేత్ర స్థాయిలోసేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. పాఠశాల కు చెందిన 5,6,7విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో విద్య బోధనలే కాకుండా క్షేత్రస్థాయిలో విద్యార్థులకు రైతులు పండించే పంటలపై అవగాహన కోసం వ్యవసాయ క్షేత్రానికి తీసుకువెళ్లారు .పంట పొలాల్లో పంటలకు భూమి ఎలా తయారు చేయాలనేది దానితోపాటు , వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాలు, వాటి పనితీర్ల గురించి వివరించారు.నారు, దుక్కి దున్నడం నాట్లు వేసే విధానం తదితర అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.వ్యవసాయం మరియు రైతులు అనే అంశాన్ని ప్రాక్టికల్‌గా నేర్చుకున్న విద్యార్థులకు క్షేత్ర అనుభవం చిరస్మరణీయమైనది కరస్పాండెంట్ అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య మాట్లాడుతూ చదువుతోపాటు క్షేత్రస్థాయిలో అనుభవం చాలా అవసరమని, పుస్తకంలో చదివేది వేరు, క్షేత్ర స్థాయిలో మరొక రకంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా పంట వేసినప్పటి నుంచి దిగుబడి ఇంటికి వచ్చేదాకా చేసే పనులు, రైతులు కష్టపడే విధానం పై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్, ఉపాధ్యాయురాలు పద్మ, మంజుల, సంధ్య ,అపర్ణ ,భాను విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

### ప్రజలందరూ "ప్రజా పాలన " కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ జనవరి 2 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో "ప్రజా పాలన" కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహశీల్దార్ రాజ్ కుమార్ గారు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవులు విముక్తికోసం నిరంతరం శ్రమించిన మహానేత ఎబి.బర్ధన్

- కార్మిక చట్టాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన బర్ధన్ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు :ముత్యాల విశ్వనాథం
- ఘనంగా సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఎబి బర్ధన్ 8వ వర్ధంతి....

**భద్రాద్రి జిల్లా/పాల్వంచ /జనవరి. 02/అక్షరం న్యూస్:** శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన మహానేత ఎబి. బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ, ఏఐటియుసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి. బర్ధన్ 8వ వర్ధంతిని మంగళవారం చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే సీపీఐ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి. బర్ధన్ కృషి ఫలితమేనన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం తనవంతు కృషి చేశాడన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా ఢీల్లీ కేంద్రంగా పనిచేశారని, అసమయంలో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియుసి యూనియన్ ను నిర్మించడంతోపాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్లంటిని కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశారు అని అన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, అయన ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శు అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, జ్యోతుల రమేష్, శెట్టి చేరాలు, కుర్రు రమేష్, జకరయ్య, ఎస్. కె. పాషా, వెంకటేశ్వర్లు, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-02(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మోతె నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడి కుటుంబం కడు నిరుపేద కావడంతో ముస్తాబాద్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సిములు. మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం ను స్థానిక కాంగ్రెస్ శ్రేణుల తో కలసి అందచేసారు.. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ పలువురికి సహాయం అందించడం పట్ల దీటి నర్సింలు ను పలువురు అభినందించారు. ముస్తాబాద్ మండల ప్రజా ప్రతినిధులు గా ఉన్నవారు కనీసం ఆ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించకపోవడం తమను ఎంతో ఆవేదన గురి చేసిందని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్నికలు ఉంటే ఎంతో హడావిడి చేసే నాయకులు ఆపద వస్తే ఆమడ దూరం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాన్ని దాతలు స్పందించి ఆదుకోవాలని, ప్రభుత్వం కూడా సాయం అందించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సద్ది మధు,ముక్క నర్సయ్య,మచ్చ కొండయ్య, మాడూరి కిషన్, జంగం త్రినేత్రం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబంకు బియ్యం వితరణ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-02(అక్షరం న్యూస్):** గత వారం రోజుల క్రితం ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన గుండం రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం తో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.మృతుని కుటుంబం కు 50 కిలో బియ్యాన్ని అందచేసారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు సారగొండ రాంరెడ్డి యూత్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఏదునూరి భానుచందర్,ఆవునూరు గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల నవీన్ సీనియర్ నాయకులు వుచిడి బాల్ రెడ్డి అన్నం శ్రీధర్ రెడ్డి మంత్రి రాజయ్య ,ఎండి మనన్ బత్తుల భూమయ్య తది తరులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాల ఇబ్బందిచే సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావుకు సన్మానం...




**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి02(అక్షరంన్యూస్):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శేషుబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా అందబోతున్న ఆరు గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మా కళాశాల ప్రాంగణాన్ని ఎంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ,పంచాయతీ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమానికి మా ప్రాంగణం వేదికగా నిలవడం సంతోషాన్నిచ్చిందని దీనికి ముఖ్య కారకులైన స్థానిక సర్పంచ్ గోగ్గల నాగేశ్వరరావుకి కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం చేయించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.

ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గోగ్గల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈరోజు జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో 325 దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటిపై సమగ్రంగా అధికారులచే విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు . మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలను అందించే ఉద్దేశంతో బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ పథకాలు చాలా దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన నడుస్తోంది




- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పాల్వంచ లోని ప్రజాపాలన సభలను పరిశీలించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ : కొత్వాల

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.02/ అక్షరం న్యూస్:** రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని నాగారం, జగన్నాధపురం, సూరారం, పాండురంగాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలలో కొత్వాల పాల్గొన్నారు. ప్రజలు పెడుతున్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన నడుస్తున్నదని, ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల అమలుకై కృషి చేస్తున్నదన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొత్వాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎమ్. డి.ఓ అప్పారావు, పీఆర్.ఏ.ఈ అనిల్, సిడిపిఓ కనకదుర్గ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎంపీటీసీ లి భూక్యా శంకర్, మూడ్ ఉషారాణి, సర్పంచ్ లు బానోత్ అనిత, బానోత్ రాజ్యా, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, నాగారం ఉపసర్పంచ్ చందు, కాంగ్రెస్ నాయకులు ధర్మసోత్ ఉపేందర్, కోండం పుల్లయ్య, బాదార్ల జోషి, భరత్, బానోత్ బాలాజీ, మంగయ్య, పైడిపల్లి మహేష్, కుమార్, వుండేటి శాంతివర్ధన్, పలు శాఖల ఎ ఈ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హతగల ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించాలి

- 'ప్రజా పాలన'ను పకడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-02(అక్షరం న్యూస్):** ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హతగల ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళవారం ముస్తాబాద్ మండలం కొండా పూర్ గ్రామంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. దరఖాస్తు దారులతో మాట్లాడారు. కౌంటర్ లను పరిశీలించి దరఖాస్తు అర్జీల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ డిసెంబర్ 28 న ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమం ఈ నెల జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

అధికారుల బృందాలు నిర్దేశిత షెడ్యూల్ మేరకు ప్రతి గ్రామ, వార్డులో ప్రజా పాలన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలోని అర్హులైన అబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినందున అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు లు స్వీకరించాలని అధికారులకు చెప్పామన్నారు. మహిళలు, వృద్ధులు,వికలాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేశామన్నారు. ఆరు గ్యారంటీ లు కోసం కాకుండా ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించేందుకు జనరల్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు దారుల సందేహాల నివృత్తి



కి , దరఖాస్తు పూరించడం తో సహాయకారిగా ఉండేందుకు హెల్ప్ డెస్క్ కూడ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపా లన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్షేత్ర పరిశీలనలో జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, ఎంపిడివో రమా దేవి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యారటి లక్ష్మీ, కరుణాకర్, బషీర్,దేవి రెడ్డి,రాజు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జర్నలిస్ట్ మృతి

- పలువురు రాజకీయ, ప్రెస్ క్లబ్ నాయకుల పరామర్శ

**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జనవరి 2 :** గుండెపోటుతో జర్నలిస్ట్ మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్ది గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం....మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన రాసమల్ల యాకస్వామి (38) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ అయిన , ప్రవృత్తి దృష్ట్యా మన జనగామ టివి (ఎంజే టివి ) లో రఘునా థపల్లి మండల జర్నలిస్టు గా గత కొన్ని సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో సోమవారం వృత్తిలో భాగంగా పనులు ముగించుకొని స్వగ్రామానికి వచ్చి నిద్రకు ఉపక్రమించాడు. ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో అతను తేలికగా తీసుకోవడంతో అధికాస్త మంగళ వారం తెల్లవారుజామున సుమా రు మూడు గంటల సమయంలో నొప్పి అధికం కావడంతో అతని కుటుంబసభ్యులకు తెలుపడంతో ఇరుగు పొరుగు సహాయంతో వారు జనగామలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో అతను మృతి చెందిన్నట్లు వారు తెలిపారు. మృతుడు వెల్ది గ్రామంతో పాటు మండలంలో అందరితో కలవిడిగా ఉండే వ్యక్తి కావడంతో ప్రముఖ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు, యువజన నాయకులు, సామాన్య ప్రజలు మృతదేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ మండల కమిటి సభ్యులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించారు.అదేవిదంగా జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించడం జరిగింది.మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఒక్క కమార్తె ఉన్నారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్, ఎం జె టీవీ మేనేజింగ్ డైరెక్టర్ మణి, టీయూడబ్ల్యూజే ఐజేయు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సుడిగేలా బిక్షపతి ( సాక్షి టీవీ) బిఆర్ఎస్ జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, ఎంపీటీసీ పిర్నే ఉషా- రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్,గాదె మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేకల రవిందర్, కార్యదర్శి బంద రవిందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్, సభ్యులు ఆకుల మహేష్,కోన్నె సతీష్, కందుల అనిల్, స్వామి, రాసమల్ల రాజు, రాసమల్ల మల్లేష్, మోదుగు శ్రీనివాస్, కొలుపుల రవి, దుబ్బాక అజిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# "ప్రజా పాలన"లో దరఖాస్తుల వెల్లువ

- మండల వ్యాప్తంగా 8422 దరఖాస్తుల స్వీకరణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 2 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి గ్రామాలలో విశేష స్పందన లభిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని ముల్కనూర్, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, భీమదేవరపల్లి గ్రామాల్లో నిర్వహించిన" ప్రజా పాలన" లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలో నిర్వహించిన గ్రామసభలను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పరిశీలించారు. మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామాల్లో 3885 దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం కూడా వినతిపత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఎమ్మార్వో వెంకట భాస్కర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ వేణు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ, ఏపిఎం దేవానంద్, మెడికల్ ఆఫీసర్ శ్రీనాథ్, రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ జన్మభూమి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ




**కొడకండ్ల, జనవరి 02( అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండలానికి విచ్చేసిన శ్రీరామ జన్మభూమి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని రామభక్తులు మండలకేంద్రంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వారు మాట్లాడుతూ జనవరి 22 న అయోధ్యలో నిర్మిస్తున్న నూతన మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్న సందర్భంగా 516 మంది వేదపండితులతో ముందుగా పూజింపబడిన అక్షింతలను శ్రీరాముని ఆశీర్వాదంగా ప్రతీ హిందువు ఇంటికి అందజేయ నున్నట్లు తెలిపారు.మండల కేంద్రంలోని రామాలయంలో అక్షింతలకు వేదపండితులు పాలకుర్తి గౌతం శర్మ,పిండిపోలు నాగదక్షిణామూర్తి,సోమయ్యలు పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని అన్ని వీధులు భజనలతో,కోలాటాలతో, రామనామ సంకీర్తనలతో శోభాయాత్ర నిర్వహిస్తూ ప్రతీ హిందూ ఇంటికి వెళ్ళి అందించారు. మండలంలోని మిగతా గ్రామాల ప్రతినిధులకు కూడా అక్షింతలను అందజేసి వారి గ్రామాలలోని హిందువులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.హిందువులంతా జనవరి22న బాలరాముని ప్రతిష్టా సమయంలో టీవీలో వీక్షించి మొదటి హారతిని తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ ఛైర్మన్ పేరం రాము, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, సింగరం చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి,దోర్ణం ప్రభాకర్,శేఖర్,రమేష్,మసురం వెంకటనారాయణ,ఎస్.కోటేశ్వర్,ఎమ్.సోమన్న,పి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టమ్మ (రమణమ్మ)ని పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి..

**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్):**
తల్లాడ మట్టమ్మ హోటల్ నిర్వాహకురాలు సరికొండ రవణమ్మను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి మంగళవారం పరామర్శించారు. ఇటీవల రమణమ్మ ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలుకు గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న పిడమర్తి రవి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సరికొండ అప్పలరాజుతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# తల్లాడ ప్రజాపాలనకు హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..

- ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులు..




**ఖమ్మం/తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం మంగళవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులు ఎమ్మెల్యేను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, అనుమోలు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్..



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 2 (అక్షరం న్యూస్):**
పేకాట శిబిరం పై దాడి చేసి 5 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన మండలంలోని కొప్పూరు గ్రామ శివారు పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామ శివారులో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అందిన పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ మేరకు 5 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.2,18,000 నగదు, 4 సెల్ఫోన్లు, 1 ద్విచక్ర వాహనం, ప్లేయింగ్ కార్డ్సు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పరకాలకు చెందిన ఎస్.కె బాబా, మడికొండకు చెందిన నూనె చంద్రయ్య, జనగాం కు చెందిన కొడమంచి ఉప్పలయ్య, ముల్కనూర్ గ్రామానికి చెందిన రుద్రాక్ష కుమార్, చిత్రాల సమ్మయ్య ఉన్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలి

- ప్రజాపాలన కార్యక్రమం దిగ్విజయంగా నడుస్తోంది
- ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా సేవలు అభినందనీయం
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరికి చేర్చి అభివృద్ధికి కృషి చేయాలి
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.02/ అక్షరం టౌన్ న్యూస్:** ప్రభుత్వ మార్గదర్శకాలు, లక్ష్యాలకనుగుణంగా అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పని చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నూతన సంవత్సర కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో అన్ని శాఖల అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం శాఖలకు కేటాయించిన లక్ష్యం మేర విధులు నిర్వహిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. గత నెల 28వ తేదీ నుండి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరికి చేర్చి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాను అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజల సహకారం చాలా అవసరమని , ప్రజా ప్రతినిధులు ప్రజసహకారంతో జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు అందరం భాద్యతగా కృషి చేద్దామని చెప్పారు. మారుమూల ప్రాంతాలు గిరిజనులు అధికంగా నివసిస్తున్న మన జిల్లా ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దరి




చేర్చడంలో విశేషంగా కృషి చేస్తున్నామని, ఇంకను మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా సేవలను అభినందించారు. నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధిని సాధించి రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈవో విద్యాలత అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ కంచర్ల చంద్రశేఖర్ రావు, గెజిటెడ్ యూనియన్ అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య, టీఎన్ జీవో అధ్యక్షుడు రామారావు, రెవెన్యూ ఉద్యోగులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.











# నూతన సంవత్సర సందర్భంగా కొత్వాలను శుభాకాంక్షలు తెలిపిన పాల్వంచ పట్టణ ప్రముఖులు

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.02/ అక్షరం న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ను పలువురు అభినందించారు. వికలాంగుల సమైఖ్య మెప్మా ఆర్పీ సింగు రాంబాబు ఆధ్వర్యంలో పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం కెటిపిఎస్ ఉద్యోగులు సంజీవయ్య, రాందాస్ ల ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు కొత్వాలకు శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొత్వాల స్వగృహంలో ఆయనకు శాలువా కప్పి, బొకేతో సన్మానించారు.

**- పాల్వంచ డిఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల**

పాల్వంచ డిఎస్పీ వెంకటేష్ ను కొత్వాల తో పాటు మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, భరత్, ఉండేటి శాంతివర్ధన్‌లి లు కలిసి బొకే, శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







# సువర్ణవకాశం సద్వినియోగం చేసుకోండి గురువు ఆశీస్సులను....!







- ఇంకా మరెన్నో శుభకార్యములకు పిలుపునిచ్చిన ఎస్ఆర్ఆర్కే ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం యాజమాన్యం.
- శ్రీ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహ సంస్థాన పీఠాధిపతులు చేతుల మీదుగా ఆశీర్వచనం

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జనవరి – 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ఎస్ ఆర్ ఆర్ కె ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం. సభ్యులకు ముందుగా ఆర్యవైశ్య సోదర సోదరీ మణులు అందరికి 2024 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ షష్టిపూర్తి చేసుకోవాలి అని కోరిక ఉన్న వారికి సువర్ణ అవకాశం మిత్రులారా సామూహిక షష్టి పూర్తి తులాభార మహోత్సవ వేడుకల ఆహ్వానం ఎస్ ఆర్ ఆర్ కె ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం వేములవాడ వారి ఆధ్వర్యంలో మరియు సత్ర అభివృద్ధి లో భాగంగా చేసిన రినోవేషన్ పనులు 66 ఏసి గదులు, 2 లిఫ్ట్ లు , కళ్యాణ మంటపం , కేశఖండ న అన్నపూర్ణ ఏసీ హాల్, ఆఫీస్ ఛాంబర్, రిసెప్షన్ కౌంటర్ తదితర నూతన నిర్మాణములు ప్రారంభించు కొనుట తేది 11,12 / 2/ 2024 ఫిబ్రవరి మాఘమాసం అది, సోమవారం 2 రోజులు కార్యక్రమం .శ్రీ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహ సంస్థాన పీఠాధిపతులు శ్రీమత్పరమహం స పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యాశంకర భారతీ మహాస్వామి వారి సమక్షంలో వారి మంగళా శాసనము లతో అత్యంత వైభవముగా జరుపుటకు సత్ర కమిటీ నిచ్చ యించినా ము కావున ఈ సామూహిక షష్టిపూర్తి లో పాల్గొనే మహాధావకాశం కొద్ది మంది దంపతులకు మాత్రమే శాస్త్రోక్తంగా వేద పండితుల చే పున్యాహవచనం, 108 కలశ%శీ% లతో, స్థాపన, దేవతా మూర్తుల అవహనం, షష్టిపూర్తి దంపతులకు దీక్షా వస్త్రాలు, వేద పండితుల కు దీక్షా వస్త్రాలు ఆయుష్షు , మృత్యుంజయ, నక్ష త్ర శాంతి హెూమాలు, సప్త నది జలాలతో షష్టిపూర్తి దంపతులకు మంగళ స్నానాలు, షష్టిపూర్తి దంపతులకు పట్టుచీర , పట్టుధోతి, మాంగల్య ధారణ గా బంగారు మహాలక్ష్మి దాలర్ (ప్రతిమ ) మెరున్ కలర్ జాకెట్ వెంట తీసుకొని రావాల్సి ఉంటుంది పీఠాధిపతుల తో కలిసి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయానికి శోభాయాత్ర గా వెళ్లి రావడం, మీరు తెచ్చే ధన కనక ఆహార ద్రవ్యాలచే తులాభారం, ( కొన్ని ఆహార వస్తువులతో కూడిన చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నాం మీ యిష్టం వున్న వస్తువులు కొనుగోలు చేసి తులాభారం వేసుకోవాల్సి ఉంటుంది)ఆ వస్తువులు అన్ని కూడా సత్రం లో అన్నదానానికి ఉపయోగిస్తాం, మీరు దానంగా యిచ్చే వస్తువులను బట్టి దాదాపు 5 నుండి 9 వేల రూపాయల వరకు కావచ్చు అందుబాటులో వున్న మీ కుటుంబ సభ్యుల చే మీకు పాదపూజ , వారికి మీ ఆశీర్వాదం పీఠాధిపతుల స్వహస్తాలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారు కిరీటం, సువర్ణ రజిత ఆభరణాల అలంకరణ, పీఠాధిపతుల చే వేద పండితుల చే షష్టిపూర్తి దంపతులకు స్పటికలింగం, రుద్రాక్ష మాల, ప్రసాద యుక్త ఆశీర్వచనం, సత్ర కమిటీ సభ్యులతో ఒక మేమొంటో జ్ఞాపిక తో సత్కార్యం మాతృమూర్తులకు పారాణి మెహెందీ, పెళ్ళి ముస్తాబు , సాంస్కృతిక కార్యక్రమాలు, కవులు, పండితుల సత్కార్యాలు, వేదికలు, హెూమగుండం లు, ఫోటోలు వీడియో లు, బంధువులకు మిత్రులకు విందు భోజనాలు, ఇంకా ఎన్నో విశేషాలతో కూడిన ఈ షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొనే దంపతులు వారి గోత్ర నామాలతో పాటు 36,000/- రూపాయలు ఈ క్రింది ఎస్ ఆర్ ఆర్ కె ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం వేములవాడ నెంబర్ కు ఫోన్ ఫోన్ పే మరియు గూగుల్ పే చేసి పేర్లు నమోదు చేసుకోగలరు అహ్వాన పత్రిక, కరెక్ట్ షెడ్యూలు, ముఖ్య అతిథుల పేర్లతో 4,5, రోజులలో బ్రోచరు రిలీజ్ చేయగలం యింకా వివరాలకు: బుస్స శ్రీనివాస్ అధ్యక్షులు 9849059490 , కొత్తపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సెల్: 9441719999 కటుకం కిషన్ కోశాధికారి సెల్: 9440169566 కటుక%శీ% జనార్ధన్ సెల్: 9848005866 బుస్స దశరథ%శీ% సెల్: 94400 70747 నల్ల ప్రభాకర్ సెల్: 9246819266 వుప్పుల రామేశం కరీంనగర్ సెల్: 9948030434 పోకల సూర్యనారాయణ సిద్దిపేట సెల్: 9848465325 మోటురి మధు సెల్: 9440134657 నగుబో తు రవీందర్ సెల్: 9440076255 దైత సతీష్ సెల్: 94403 81365 మాదురీ శ్రీనివాస్ మేనేజర్ 9440080627 మరియు సత్ర కమిటీ.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ వితరణ..




**ఖమ్మం/వైరా జనవరి 2 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరా కు చెందిన ఆకాష్ కు వున్నత చదువు నిమిత్తం లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు లాప్టాప్ లే కాకుండా చదువు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, తోటకూర శ్రీకాంత్ ,గంగవరపు కిషన్ , డాక్టర్ కృష్ణచైతన్య ,మద్దెల రవి ,వుయ్యూరు రామకృష్ణ, ఎదునూరి సీతారాములు, వజినేపల్లి చక్రవర్తి , జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో ముందంజలో డాక్టర్ లోకేష్ యాదవ్..

- ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రుల నుండి ప్రత్యేక గుర్తింపు..
- సంక్రాంతిలోపు నామినేటెడ్ పదవిలో అధికారిక ప్రకటన..



**ఖమ్మం/ వైరా జనవరి 2 (అక్షరంన్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఆ పార్టీ హైకమాండ్ తో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు నామినేటెడ్ పదవులపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం విస్తృతంగా సేవలందించిన వారి వివరాలను జిల్లాల వారీగా సేకరిస్తున్నారు. ఏ నేపథ్యంలో నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఖమ్మంజిల్లా నుండి ఉద్యమ నాయకుడికి అవకాశం దక్కుతుందనే ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది. ఖమ్మంజిల్లా వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన లోకేష్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ స్ట్రాటజీ కమిటీ మెంబర్ గంగదేవుల లోకేష్ యాదవ్ నామినేటెడ్ పదవుల్లో ముందంజలో ఉన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరుడుగా ఉండటంతో పాటు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1365 కిలోమీటర్లు నాలుగు నెలలు నడిచాడు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మంచి సంబంధాలు ఉన్నాయి. బీసీ, యాదవ వర్గానికి చెందిన ఆయనకు నామినేటెడ్ పదవుల్లో కీలక పదవి లభించే అవకాశం మెండుగా ఉంది. తెలంగాణ ఉద్యమ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీలో గత 20 ఏళ్ల నుంచి అలుపెరగని పోరాటాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు చేసి ఆయన జైలుకెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందిన ఆయన కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ఉద్యమాలకు మారుపేరుగా నిలిచారు. వీటన్నిటినీ గమనించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనకు నామినేటెడ్ పదవి ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఆయన పేరును అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ ఆయన అందరికంటే ముందంజలో ఉన్నారు.

మరో 10 రోజుల్లో సంక్రాంతి పండగ ఉండటంతో అప్పటికల్లా నామినేటెడ్ పదవులను ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దీంతో డాక్టర్ లోకేష్ యాదవ్ కు ఆ పదవి దక్కే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన లోకేష్ యాదవ్ కు పదవి వచ్చే అవకాశం ఉండటంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు వాణి పుస్తకాన్ని ఆవిష్కరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి




**హనుమకొండ /పరకాల /జనవరి 02, అక్షరం న్యూస్:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి రైతులు వ్యవసాయ సాగులో నూతన సాంకేతిక సలహాలు అనుసరించి సాగు లో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు పోచారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అదేవిధంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం శాయంపేట అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ప్రజలు క్షేత్ర సిబ్బంది అందరూ కలిసి సన్మానించడం జరిగింది. ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం బిసిఐ , డబ్ల్యుడబ్ల్యుఎఫ్ సాంకేతిక సహకారంతో ప్రజ్వల్ నిర్వహణలో అమలు చేస్తున్నటువంటి హెచ్ %డ%ఎం /బి సి ఐ ప్రాజెక్ట్ కార్యక్రమాల్లో భాగంగా రైతులకు అందిస్తున్నటువంటి రైతు వాణి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులందరూ నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సరైనటువంటి మెలుకువలను ద్వారా పంటలు పండించాలని రసాయనిక పురుగు మందులను తగ్గించి పర్యావరణం కాపాడుతూ ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సాంకేతిక సలహాలు తీసుకొని రైతులకు అనునిత్యం అందుబాటులో ఉండే ఈ ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం నుండి సాంకేతిక సలహాలను సద్వినియోగం చేసుకోవాలని వీరు అందించే సూచనలు రైతులు తప్పక పాటించాలని అన్నారు. ఈ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం శాయంపేట మండలంలోని పరకాల చుట్టుపక్క ప్రాంతాలలో 14,686 మంది రైతులతో బీసీఐ మంచి పత్తి విధానాల ద్వారా అమలుపరుస్తూ రైతులం దరూ విజ్ఞానాన్ని పెంపొందించే కొరకై ఈ రైతువాణి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీటీసీ గ్రామ సర్పంచ్ ఎంపీపీ గ్రామ పెద్దలు గ్రామ బిసి ఐ రైతులు టెక్నికల్ కో ఆర్డినేటర్ కుమారస్వామి క్షేత్ర సిబ్బంది పల్నాటి రాంబాబు, పోరండ్ల భానుమతి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం

- ఇప్పటికే రెండు గ్యారంటీలను మొదలు పెట్టాం
- త్వరలో మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తాం
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు




**మంచిర్యాలబ్యూరో,జనవరి2, (అక్షరం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.ఆ క్రమంలో చూస్తే..కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలోని హాజీపూర్ మండలం నంనూర్,గుడిపేట గ్రామాలలో మంగళవారం అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేశామన్నరు.దాంట్లో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యారన్ని కల్పించినట్లు ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా కార్డు పరిధిని రూ.10లక్షలకు పెంచడం జరిగిందన్నారు.దాంతో ఆరోగ్య శ్రీ పథకం వల్ల ప్రతిరోజు కూలీ చేసుకునే నిరుపేదలు సైతం కార్పొరేట్ వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు.కాగా బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు.రైతు భరోసా కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని ఎకరం పోలం ఉన్నవారికి ఇప్పటికే ఇచ్చినట్లు మిగిలిన వారికి కూడా త్వరలోనే ఇస్తామన్నారు.అలాగే వచ్చే వర్షాకాలం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీల ప్రకారం ఎకరానికి రూ.ఏడున్నర వేల లెక్కన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పట్టేదారులకే కాకుండా కౌలు




రైతులకు కూడా చెప్పినట్లుగానే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కౌలుదారులను కూడా గుర్తిస్తుందని ప్రకటించారు.అంతేకాక వందరోజుల పనికి వెళ్లేవారికి,రైతు కూలీలకు చెప్పినట్లుగానే ఏడాది రూ.12వేలు ఇస్తామని పెన్షన్లు కూడా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఈనెల నుంచి రూ. 4 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అధికారులు కూడా ప్రజలకు,లబ్దిదారులకు పూర్తి సహకారమందిస్తారని వివరించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మరో మూడు నెలల్లోనే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని మొదలు పెడతామని ఆయన తెలిపారు.



## ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం..

- కేశవపురం సర్పంచ్ అలేఖ్య అశోక్




**ఖమ్మం/ తల్లాడ జనవరి 2 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమం తల్లాడ మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో మంగళవారం అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఆరు గ్యారెంటీల పథకాల మంజూరు కోసం దరఖాస్తు రూపంలో అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలేఖ్య అశోక్ పాల్గొని ప్రజలకు దరఖాస్తు దారులకు స్వయంగా అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.కార్యక్రమంలో మండల తాసిల్దార్ రవికుమార్, విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర కుమార్,ఉప సర్పంచ్ ఇబ్రాయిల్,
పలు శాఖల అధికారులు, సిబ్బంది
స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.